కావలెను
పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను
ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...


తెలుగు దినపత్రిక

కావలెను
పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను
ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

సంపుటి : 02 సంచిక :124 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, గురువారం.27.03.2025 పేజీలు :8, వెల : రూ.4

## ఏపీ కోసం ఉపగ్రహం - సొంతంగా ఏర్పాటు చేద్దాం : చంద్రబాబు

**వీలైతే మూడు ఉపగ్రహాలు**
**డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, ఐఓటీ పరికరాలు**
**ఏఐతో అన్నింటినీ అనుసంధానం చేయొచ్చు**
**రియల్టైమ్లో ప్రతి అంశాన్ని మానిటర్ చేద్దాం**
**అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్లో ఏపీ నెంబర్1**
**ఇంటింటికీ ఇంటర్నెట్ సదుపాయం కల్పిద్దాం**
**అయిదు దశల్లో సమస్యల పరిష్కారం**
**కలెక్టర్ల సదస్సులు స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు**




అమరావతి,, పలనాడు జ్యోతి : భవిష్యత్తులో రాష్ట్ర అవసరాల కోసం సొంతంగా ఒక ఉపగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని సీఎం చంద్రబాబు అన్నారు. కలెక్టర్ల సదస్సులో రెండో రోజు పలు అంశాలపై దిశా నిర్ధేశం చేశారు. అవసరమైతే ఏపీలోని మూడు ప్రాంతాలకు మూడు ఉపగ్రహాల్ని ఏర్పాటు చేయవచ్చని చెప్పారు. ఉపగ్రహాలకు అనుబంధంగా డ్రోన్‌లు, సీసీటీవీ కెమెరాలు, ఐఓటీ పరికరాలు ఉంటాయని, వాటిని ఏఐతో అనుసంధానిస్తే సమాచార సేకరణతో పాటు ప్రజలకు రియల్‌టైమ్‌లో సేవలందించవచ్చని సూచించారు. ఇక.. ఇసుక అక్రమాలు సహా ప్రతి అంశాన్నీ రియల్‌టైమ్‌లో కనిపెట్టేందుకు ఉపగ్రహం ఉపయోగపడుతుందన్నారు.

ఇంటింటికీ ఇంటర్నెట్ సదుపాయం..

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పురపాలక శాఖ పట్టణాల్లో ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీరు అందించే లక్ష్యాన్ని నిర్దేశించుకుందని తెలిపారు. గ్రామాల్లోనూ ఐదు దశల్లో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సంకల్పించినట్లు వివరించారు. జిల్లాల్లో జరుగుతున్న అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. అది ఎలాంటి ప్రాజెక్టైనా సరే అది పెండింగ్లో పడకుండా పూర్తి చేయాలన్నారు.

గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున బకాయిలు..

కలెక్టర్ల సదస్సులో పీ4 కార్యక్రమంపై మాట్లాడిన సీఎం చంద్రబాబు వివిధ అంశాలను చర్చించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని అన్నారు. వారికి న్యాయంగా అందాల్సిన అలవెన్స్లను అందించకుండా గత ప్రభుత్వం ఏకంగా ?20,637 కోట్లు ఎగ్గొట్టి బకాయిలు పెట్టిందన్నారు. తాము మాత్రం ఇబ్బందులున్నా బకాయిలు ఇస్తున్నామని అన్నారు. మిగిలిన వాటిని వెసులుబాటును బట్టి విడుదల చేస్తామని తెలిపారు. ఉద్యోగుల కుటుంబాలూ చేతనైనంతలో ఒక పేద కుటుంబాన్ని పైకి తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. పీ4 అనేది గేమ్ ఛేంజర్‌గా మారనుందని పేర్కొన్నారు.

వలసలు వెళ్లకుండా నరేగా ఉపయోగించాలి..

నరేగా పథకంపై అధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై ముఖ్యమంత్రి స్పందించారు. వేసవి పూర్తయ్యేలోపు చెక్ డ్యామ్‌లన్నీ రిపేర్లు పూర్తి చేయాలని చెప్పారు. నరేగా నిధులు సక్రమంగా వినియోగంచుకుని పనులు చేయాలన్నారు. అటవీశాఖ నరేగా పథకం వినియోగించుకుని పచ్చదనం పెంపుదలకు కృషి చేయాలని కోరారు. వలసలు వెళ్లకుండా నిరోధించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో నరేగా ద్వారా 4000ల కిలోమీటర్ల రహదార్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 1.55 లక్షల పంట కుంటలు తవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. వేసవి ప్రణాళిక సమర్థంగా ఉండాలని చంద్రబాబు వెల్లడించారు.

వడ్డెరలకు క్వారీల అప్పగింతకు నిర్ణయం..

రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గాలకు క్వారీలు ఇవ్వాలని సంకల్పించామని చంద్రబాబు తెలిపారు. అది వాళ్ల కుల వృత్తి కాబట్టి ఆ సామాజిక వర్గానికి క్వారీలు ఇస్తే వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయని వివరించారు. ఇప్పటికే గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించామని చెప్పారు. అవి సక్రమంగా అమలవుతున్నాయో లేదో అధికారులు పర్యవేక్షించాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్య సాధన కలెక్టర్ల సామర్థ్యం, నెట్‌వర్కింగ్, సకాలంలో పనులు జరిగేలా చూసి ఫలితాలు రాబట్టడంపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ఏ పని చేయాలన్నా డబ్బుల్లేవని ప్రభుత్వం వైపు చూడటం సరికాదని సీఎం పేర్కొన్నారు.

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే- 'బుల్డోజర్ యాక్షన్' తప్పదు: యోగి ఆదిత్యనాథ్



ఉత్తర్‌ప్రదేశ్,పలనాడు జ్యోతి : ఉత్తర్ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి అదిత్యనాథ్ 'బుల్డోజర్ న్యాయాన్ని' సమర్థించుకున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వ్యక్తులకు, వారికి అర్థమయ్యేలా, వారి భాషలోనే సమాధానం ఇవ్వటం సరైనచర్య అని అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ అధికారం చేపట్టిన 2017 నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మతపరమైన అల్లర్లు జరగలేదని సీఎం యోగి తెలిపారు. భారత్‌లో ఇస్లాం ప్రమాదంలో లేదని, వారి ఓటు బ్యాంకు రాజకీయాలు మాత్రమే ప్రమాదంలో ఉన్నాయని విమర్శించారు. హిందువులు సురక్షితంగా ఉన్నప్పుడే భారతీయ ముస్లింలు సురక్షితమనే విషయం గుర్తించుకోవాలని సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై యూపీ సీఎం ఆందోళన వ్యక్తంచేశారు. "న్యాయాన్ని నమ్మేవారికి న్యాయం జరుగుతుంది. కొందరు స్వయంగా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే, చాలా సార్లు చట్టం పరిధిలోనే వారికి జవాబు ఇవ్వటం జరుగుతుంది. ఏ విధంగా అర్థమవుతుందో ఆ భాషలోనే వారికి అర్థమయ్యేలా చేయాలి. సంబల్‌లో అన్ని చోట్ల తవ్వి ఆలయాలను గుర్తిస్తాం. ఎన్ని ఉంటే అన్ని వెతుకుతాం. అన్ని బయటికి తీస్తాం. దేవుడు ఇచ్చిన కళ్లతో సంబల్‌లో ఏం జరిగిందో చూడాలని ప్రపంచాన్ని కోరుతాం. దేశంలో ముస్లింలు ప్రమాదంలో లేరు. వారి ఓటు బ్యాంకు రాజకీయం ప్రమాదంలో ఉంది. ఏ రోజైతే భారతీయ ముస్లింలు తమ పూర్వీకులను అర్థం చేసుకుంటారో, ఆ రోజు నుంచి వారిని ఆడించేవారి ఆటలు సాగవు. తమ ఉనికిని కాపాడుకునేందుకు కొందరు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుంటారు. హిందువులు సురక్షితంగా ఉన్నప్పుడే భారతీయ ముస్లింలు సురక్షితమని గుర్తించుకోవాలి. గతంలో కశ్మీర్‌లో, ఇప్పుడు బంగ్లాదేశ్‌లో ఏం జరిగిందో తెలుసుకదా! పాకిస్థాన్‌లో ఏమైయింది? 1947కు ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్ భారత్‌లో భాగంగా ఉండేవి. ఇది చరిత్ర. భారత్‌లో ఇస్లాం ప్రమాదంలో ఉందని మాట్లాడుతున్నవారు ఇక్కడ హిందువులను కూడా వ్యతిరేకించారు. భారత్‌లోనే వారు హిందువులను వ్యతిరేకిస్తున్నారంటే పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. వారి మానసిక స్థితి ఏమిటో అంచనా వేయవచ్చు' అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు.

## వారికి పూర్తి స్థాయి అధికారాలు ఇవ్వండి.. సీఎం ఆదేశాలు



అమరావతి, పలనాడు జ్యోతి : రాష్ట్ర సచివాలయంలో రెండవ రోజు కలెక్టర్ల సమావేశం జరుగుతోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలలోని అధికారులతో సంబంధం లేకుండా కొత్త జిల్లాలో జిల్లా అధికారులకు పూర్తిస్థాయిలో అధికారాలు డెలిగేట్ చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాలోని అధికారులు స్వేచ్ఛగా వారి విధులను నిర్వహించుకునే అవకాశం కల్పించాలన్నారు. దీనిపై సంబంధించిన ఆదేశాలను హెచ్ఓడీలు రెండు రోజుల్లో జారీ చేయాలని తెలిపారు. కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలని వెల్లడించారు. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్ లోనూ ప్రత్యేకించి కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లలో కనీసం మూడు హెూటల్స్ ఉండేలా చూడాలన్నారు. కొత్త జిల్లాల్లో మౌలిక వసతుల కల్పన అంశంపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నామని సీఎం అన్నారు. పేదరిక నిర్మూలనకు సంపదను సృష్టించే టూరిజం తదితర అంశాలకే భవిష్యత్తు అంతా ప్రాధాన్యతనిస్తుందని, భౌతిక వాదమే వస్తుందని అన్నానని.. కాబట్టి తాను చెప్పేదంతా జిల్లా కలెక్టర్లు అందరూ అర్థం చేస్తుకుని క్షేత్ర స్థాయిలో రియల్ టైమ్‌లో అమలుపరిస్తే మంచి ఫలితాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. ఏపీలో ఐదు జోన్‌లు ఉన్నాయన్నారు. జోన్-1 లో విశాఖపట్నం, జోన్-2 లో రాజమండ్రి, జోన్-3 లో రాజదాని అమరావతి, జోన్-4 లో తిరుపతి, జోన్-5 లో అనంతపురం పవర్ హబ్‌లుగా ఉన్నాయని తెలిపారు. ఆ పవర్ హబ్ల ఆధారంగా ఆయా జోన్లలోని అన్ని జిల్లాలను అభివృద్ది పర్చే విధంగా జిల్లా కలెక్టర్లు జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలుపరిస్తే రాష్ట్ర భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందని వెల్లడించారు. ప్రతి ఒక్క జోన్‌కు ఒక సీనియర్ అధికారిని ఇన్‌చార్జిగా ఉంచామన్నారు. ప్రతి జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి కూడా ఉన్నారని తెలిపారు. వీరందరూ కలిసి ఆయన జిల్లాలను, ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలో సమగ్రంగా చర్చించి క్షేత్ర స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారుర. గ్రామాల్లోని వాస్తవ విషయాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే విధంగా, గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని వాటిని రియల్ టైమ్‌లో పరిష్కరించేందుకై వచ్చే మాసం నుంచి సీనియర్ అధికారులు అంతా గ్రామాల్లో మూడు నాలుగు రోజులు పృటించాలని ప్రకటించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

## పిఠాపురం ఆర్వోబికి నిధులు మంజూరు - థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్



అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు కేంద్రం మంజూరు చేసింది. అలాగే నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు ఇచ్చింది. దీనిపై పవన్ స్పందిస్తూ ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ హామీ నెరవెరుతున్నందకు సంతోషంగా ఉందన్నారు. ఉప్పాడ-సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి 'సేతు బంధన్' పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,రాష్ట్ర ఆర్అండ్‌బీశాఖమంత్రిబీసీజనార్ధన్‌రెడ్డికిధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు.వంతెన నిర్మాణంత్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

## పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మృతి పై విచారణకు సీఎం ఆదేశం



అమరావతి, పలనాడు జ్యోతి : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నవిషయం తెలిసిందే. అయితే ప్రవీణ్ పగడాల మృతిపై స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు.. పాస్టర్ ప్రవీణ్ మృతి ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరపాలని ఆదేశించారు. మరోవైపు ఏపీ మంత్రి నారా లోకేష్ కూడా స్పందించారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ హఠాన్మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందని లోకేష్ పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

పాస్టర్ ప్రవీణ్ మరణంపై సమగ్ర విచారణ

ప్రవీణ్ మృతిని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో రోడ్డు ప్రమాదంగా గుర్తించారని చెప్పారు. అయితే వివిధ సంఘాలు పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పూర్తిస్థాయి దర్యాప్తు చేయిస్తుందని లోకేష్ తెలిపారు. ఇక, పాస్టర్ ప్రవీణ్ పగాడల మృతిపై ఆరోపణల నేపథ్యంలో హెూంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్‌కు ఫోన్ చేసి వివరాలు ఆరా తీశారు. పాస్టర్ ప్రవీణ్ మరణంపై సమగ్ర విచారణకు జరపాల్సిందిగా హెూంమంత్రి అనిత ఆదేశించారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలు

కాగా, తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గామన్ బ్రిడ్జి రహదారిపై కొంత మూరు నయారా పెట్రోల్ బంకు వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ పగాడల మృతిచెందినట్టుగా పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్ నుంచి బుల్లెట్‌పై సోమవారం రాజమహేంద్రవరం బయలుదేరిన ప్రవీణ్ అర్ధరాత్రి సమయంలో కొంతమూరు వద్ద ప్రమాదానికి గురయ్యారని తెలిపారు. బైక్ అదుపుతప్పి రోడ్డు నుంచి దిగువకు పడిపోవడంతో మోటార్ సైకిల్ ప్రవీణ్‌కుమార్‌పై పడి మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. అయితే పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలు ఉన్నాయని క్రైస్తవ సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

## తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ ఎప్పటి వరకు అంటే..




అమరావతి, పలనాడు జ్యోతి : దీపం-2 పథకం లో భాగంగా తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం ఉందని ఇప్పటి వరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలని ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీ మేరకు కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్స్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఏపీలో సూపర్ సిక్స్ హామీని కూటమి సర్కార్ నిలబెట్టుకుంటోందన్నారు. ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుందన్నారు.

పట్టణ ప్రాంతాల్లో..

పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ చేస్తారని మంత్రి నాదేండ్ల అన్నారు.ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారు. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కూడా ఉందని మంత్రి చెప్పారు.

ప్రతి ఏడాది

ప్రతి ఏడాది ఏప్రిల్ - జూలై (01), ఆగష్టు - నవంబర్ (01), డిసెంబర్ - మార్చి (01) నెలల మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చునని, ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు.

ఎలా పొందవచ్చంటే..

రేషన్‌కార్డు ఉన్న గ్యాస్ వినియోగదారులంతా ఫ్రీ గ్యాస్ సిలిండర్ పొందేందుకు అర్హత ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. గ్యాస్ కనెక్షన్‌కు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ నెంబర్ లింక్ అయ్యాయో లేదో చూసుకోవాలి. బ్యాంకు అకౌంట్ యాక్టివ్‌లో లేకపోతే వెంటనే పునరుద్ధరించుకోవాలి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ స్కీమ్ ప్రారంభం నుంచి అధికార యంత్రాంగం మండలాల వారీగా లబ్ధిదారులను చాలా వరకు అప్రమత్తం చేయడంతో ఎక్కువ శాతం మంది ఇప్పటికే లబ్ధి పొందారు. ఫ్రీ గ్యాస్ సిలిండర్ తీసుకున్న వారికి నిర్ణీత వ్యవధిలో సొమ్ము వారి బ్యాంక్ అకౌంట్లో జమ అవుతుంది. పలువురికి సాంకేతిక కారణాలతో డబ్బులు అకౌంట్లో పడలేదని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు తొలి ఫ్రీ గ్యాస్ సిలిండరు పొందని వారు ఉంటే వెంటనే బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

## నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ పై కేసులు నమోదు

నల్గొండ :పలనాడు జ్యోతి: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో రెండు వేర్వేరు కేసులు నమోదయ్యాయి. స్థానిక కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు కేటీఆర్‌తో పాటు సోషల్‌మీడియా ఇంచార్జిలు మన్నె క్రిశాంక్, కొణతం దిలీప్‌పై పోలీసులు కేసులు నమోదు చేశారు. నకిరేకల్ పదో తరగతి తెలుగు పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజీ కేసులోని నిందితులతో తమకు సంబంధం లేకపోయినా సోషల్‌మీడియా వేదికగా తమపై తప్పుడు ప్రచారం చేశారంటూ నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత, మరో వ్యక్తి ఉగ్గిడి శ్రీనివాస్ వేర్వేరుగా నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పేపర్ లీకేజీ కేసులోని నిందితులతో తమకు సంబంధం ఉందంటూ తెలుగు స్క్రైబ్‌లో వచ్చిన కథనాన్ని కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) లో షేర్ చేసినట్లు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. చౌగోని రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నెంబర్ 85/2025 నమోదు చేశారు. ఇందులో ఏ 1గా మన్నె క్రిశాంక్, ఏ 2 గా కేటీఆర్, ఏ 3గా కొణతం దిలీప్ కుమార్‌లతో పాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉగ్గిడి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నెంబర్ 86/2025 ను నమోదు చేశారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# రామనవమికి పంబన్ బ్రిడ్జిని ప్రారంభించనున్న మోదీ

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామ నవమి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జి ని ప్రారంభిస్తారు. తమిళనాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్‌తో ప్రజలను, ప్రదేశాలను అనుసంధానిస్తూ వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం. వేగం, భద్రత, ఆవిష్కరణల కోసం రూపొందించిన బ్రిడ్జి ఇందంటూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల ఆ ఫోటోలను విడుదల చేశారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుందని ఆయన తెలిపారు. ఈ వంతన మధ్యలో భారీ ఓడలు వచ్చినప్పుడు తెరుచుకునేలా ప్రత్యేక గేట్లు కూడా ఏర్పాటు చేశారు. కాగా, కొత్త పంబన్ బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచిపోనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నవంబర్‌లో శంకుస్థాపన చేశారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం



ప్రారంభమైంది. కోవిడ్ కారణంగా జాప్యం చోటుచేసుకుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

# రామగిరిలో తీవ్ర ఉద్రిక్తత.. టీడీపీ, వైసీపీ బాహాబాహీ

## రెండు వాహనాలు ధ్వంసం
## ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలోనే ఘర్షణ
## పోలీసుల ఆధీనంలో రామగిరి
## సెక్షన్ 144 అమలు



శ్రీ సత్యసాయి,పలనాడు జ్యోతి : శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ నాయకులు, కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. ఈ పరస్పర దాడిలో ఇరుపార్టీల వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ సమాచారంతో జిల్లా ఎస్పీ వి.రత్న హుటాహుటిన రామగిరికి చేరుకున్నారు. వైసీపీ, టీడీపీ వర్గాలు పరస్పరం రాడ్లు, కర్రలతో దాడి చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘర్షణలో రెండు వాహనాలు ధ్వంసం కాగా.. పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. గురువారం రామగిరి ఎంపీపీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఈ ఘర్షణ జరిగినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ సందర్భంగా పోలీసులు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.

# సభలో నన్ను మాట్లాడనీయడం లేదు: స్పీకర్‌పై రాహుల్ తీవ్ర ఆరోపణ

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా తనను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. సభా కార్యక్రమాలు అప్రజ్వామిక విధానంలో సాగుతున్నాయని, కీలక అంశాలను ప్రస్తావించేందుకు తాను పదేపదే విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని చెప్పారు. పార్లమెంటు వెలుపల మీడియాతో బుధవారంనాడు ఆయన మాట్లాడుతూ, అసలేం జరుగుతోందో అర్థం కావడం లేదని, మాట్లాడేందుకు అవకాశం ఇమ్మని ఆయనను (స్పీకర్) కోరుతున్నప్పటికీ అనుమతించడం లేదని చెప్పారు. ఇది సభ నడిపే పద్ధతి కాదన్నారు.

లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా తనను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. సభా కార్యక్రమాలు అప్రజ్వామిక విధానంలో సాగుతున్నాయని, కీలక అంశాలను ప్రస్తావించేందుకు తాను పదేపదే విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని చెప్పారు. పార్లమెంటు వెలుపల మీడియాతో బుధవారంనాడు ఆయన మాట్లాడుతూ, అసలేం జరుగుతోందో అర్థం కావడం లేదని, మాట్లాడేందుకు అవకాశం ఇమ్మని ఆయనను (స్పీకర్) కోరుతున్నప్పటికీ అనుమతించడం లేదని చెప్పారు. ఇది సభ నడిపే పద్ధతి కాదన్నారు.

మహాకుంభమేళా గురించి ఇటీవల ప్రధాని మాట్లాడినప్పుడు తాను నిరుద్యోగం గురించి మాట్లాడాలనుకున్నాననీ, కానీ పదేపదే అడ్డుకట్ట వేశారని రాహుల్ వాపోయారు. "నేనేమీ చేయలేక కూర్చుండి పోయాను. ఇప్పటికీ నేను మాట్లాడేందుకు ఎప్పుడు లేచి నిలబడినా మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రజాస్వామ్యానికి చోటు లేదు" అని అన్నారు.

నిబంధనలు పాటించండి..

దీనికి ముందు, బుధవారం సభా కార్యక్రమాల సమయంలో స్పీకర్ ఓంబిర్లా



రాహుల్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, సభ గౌరవాన్ని కాపాడేందుకు నిబంధనలను పాటించాలని సూచించారు. సభ్యుల ప్రవర్తన సభా ప్రమాణాలకు అనుగుణంగా ఉండటం లేదని పలుమార్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ సభలో తండ్రీకూతురు, తల్లీ కుమార్తె, భార్యాభర్తలు సభ్యులుగా ఉన్నారు. ఇలాంటి సందర్భాల్లో ప్రతిపక్ష నేత 394 నిబంధన ప్రకారం నడుచుకుంటారని అశిస్తున్నానని అన్నారు. కాగా, స్పీకర్ ఏ సందర్భంలో ఈ సూచన చేశారనది మాత్రం వెంటనే తెలియలేదు.

స్పీకర్‌కు సమాధానం ఇచ్చేలోపే..

కాగా, స్పీకర్ తన గురించి వ్యాఖ్యలు చేసి దానిపై మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వకుండానే సభను వాయిదా వేశారని రాహుల్ గాంధీ తెలిపారు. గత వారం కూడా తనకు మాట్లాడేందుకు స్పీకర్ అవకాశం ఇవ్వలేదని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడికి సభలో ప్రసంగించే అవకాశం ఇవ్వడం సంప్రదాయని గుర్తు చేసారు.

# ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఊరట

అమరావతి :పలనాడు జ్యోతి: ఎపి హైకోర్టులో రాజంపేట ఎంపీ మిథన్‌రెడ్డికి ఊరట లభించింది. లిక్కర్ కేసులో మిథన్‌రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నా విషయం తెలిసిందే. దీంతో ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టి ధర్మాసనం వచ్చే నెల 3 వరకు ఎంపీ మిథున్ రెడ్డిపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దంటూ సిఐడికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది.



# పాస్టర్ ప్రవీణ్ మృతిపై లోతైన విచారణ చేయిస్తున్నాం : హోం మంత్రి అనిత

రాజమండ్రి :పలనాడు జ్యోతి: పాస్టర్ పగడాల.ప్రవీణ్ మృతిపై లోతైన విచారణ చేయిస్తున్నామని హోం మంత్రి అనిత వెల్లడించారు. డీఎస్పీ స్థాయి పోలీసు అధికారుల కమిటీ విచారణ చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం పారదర్శకంగా ఈ ఘటనపై దర్యాప్తు చేస్తోందన్నారు. రాజమండ్రిలో పాస్టర్ ప్రవీణ్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహిస్తున్నామని అన్నారు. దీనిని కేవలం యాక్సిడెంట్‌గా మాత్రమే పరిగణించటం లేదని హోం మంత్రి స్పష్టం చేశారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరుగుతోందన్నారు. రాజకీయంగా, మతపరంగా విద్వేషాలు రగిల్చేలా వ్యవహరించొద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోందన్నారు. ప్రమాదవశాత్తూ ఈ



ఘటన జరిగిందా ? ఏమైనా ఇంటెన్షన్ ఉందా ? అన్న దానిపైనా విచారణ చేస్తున్నామన్నారు. అనుమానాస్పద మృతిగానే ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. ఘటనా స్థలికి సమీపంలో కాల్ డేటా రికార్డులు కూడా తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తు విషయంలో ఎవరికీ ఎలాంటి అభద్రతా భావన అవసరం లేదని హోం మంత్రి తెలిపారు.

# గచ్చిబౌలి భూమిలో గుంటనక్కలున్నాయి - రేవంత్ రెడ్డి

హైదరాబాద్, పలనాడు జ్యోతి : గచ్చిబౌలిలో ఉన్న 400 ఎకరాల భూమిని దాదాపు పాతిక సంవత్సరాల క్రితం బిల్లారావు అనే ప్రైవేటు వ్యక్తికి, ఆయన సంస్థకు నాటి ప్రభుత్వం ఆ భూమిని కేటాయించిందని, అప్పటి నుంచి హెచ్‌సీయూ వద్ద ఆ భూమి లేదని ముఖ్యమంత్రి తెలిపారు. 2006లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూకేటాయింపులను రద్దు చేసిందని ఆయన వెల్లడించారు. అప్పటి నుంచి ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఆ భూమిని దక్కించుకునే ప్రయత్నాలు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చాక సుప్రీంకోర్టుకు వెళ్లి ఆ భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆ భూమిని రాష్ట్ర అభివృద్ధి కోసం వినియోగిస్తున్నామని వెల్లడించారు. అభివృద్ధికి కేటాయించిన భూమిలో రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నట్లు, అందులో జీవరాశులు ఉన్నట్లు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అక్కడ పులులు, సింహాలేమీ లేవని, కొన్ని గుంటనక్కలు ఆ భూమి చుట్టూ చేరి రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ఆ భూమిని అభివృద్ధి కోసమే వినియోగిస్తామని స్పష్టం చేశారు.

ఉప ఎన్నికలు రాబోవు

తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయని కొందరు ప్రచారం చేస్తున్నారని, కానీ అలాంటిదేమీ ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాప్రతినిధులెవరికీ ఉప ఎన్నికలు వస్తాయనే ఆందోళన అవసరం లేదని తెలిపారు. ఇలాంటి అంశాల



మీద దృష్టి సారించకుండా ప్రజా సమస్యలపై పని చేయాలని హితవు పలికారు. తాను రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించానని ముఖ్యమంత్రి అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, తాము అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# ఎన్నికల పటిష్ట నిర్వహణపై చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్‌కు సిపిఎం నేతల సూచనలు

విజయవాడ : పలనాడు జ్యోతి: ఓటర్ల జాబితా, ఎన్నికల నిర్వహణ పటిష్టంగా అమలుకు చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశానికి సిపిఐ(యం) నుండి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.జయరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ(యం) నేతలు మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా వీలైనన్ని పోలింగ్ కేంద్రాలు పెట్టాలని కోరారు. గిరిజనులు కొండలు ఎక్కి చాలా దూరం ప్రయాణించి ఓటు వేయాల్సి వస్తున్నదని, అవసరమైన రవాణా, తిండి సదుపాయాలను వారికి కల్పించాలని అన్నారు. ఒకే ఇంట్లో ఉండే వారందరికీ ఒకే పోలింగ్ బూత్ ఉండేట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటింగ్ యంత్రాలు వివిపిఎటి లను 50 శాతం కచ్చితంగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని అప్పుడే ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో ధన




ప్రభావాన్ని అడ్డుకునేందుకు పోలింగ్‌కి మూడు రోజుల ముందు యుపిఐ చెల్లింపులపై నిఘా పెట్టాలని సూచించారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో పార్టీలు, అభ్యర్థులు, నాయకులపై అసత్యాలతో కూడిన దుష్ప్రచారం జరుగుతోందని దీనికి అడ్డుకట్ట వేయాలని అడిగారు. ఎన్నికల మెటీరియల్ పంపడానికి ప్రభుత్వ, ప్రయివేటు పార్శిల్ సర్వీసుల్లో అనుమతించడం లేదని, దీనివలన చిన్న పార్టీల ప్రచారానికి ఆటంకం కలుగుతోంది కాబట్టి అన్ని పార్శిల్ సర్వీసుల్లో అనుమతించాలని కోరారు. ఓటును ఆధార్ కార్డుకు లింక్ చేయడం సరైంది కాదని, ఈ అంశం సుప్రీం కోర్టులో ఉందని తెలిపారు. పోలింగ్ 48 గంటల ముందు ప్రచారం నిలుపుదల చేయాలని నిబంధనలు పేర్కొంటున్నా పోలింగ్ రోజున పత్రికలలో, సోషల్ మీడియాలో, ఎలక్ట్రానిక్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రకటనలు తదితర రూపాలలో ప్రచారం జరుగుతున్నదని, దీనిని నిలిపివేయాలని చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్‌ను సిపిఎం నేతలు కోరారు.


# 8 నెలల్లో రూ.633 కోట్లు దోపిడీ - నేరాల కట్టడికి 26 సైబర్ క్రైం పోలీసు స్టేషన్లు -

అమరావతి, పలనాడు జ్యోతి : సైబర్ నేరగాళ్లు రోజురోజుకు రెచ్చిపోతున్నారు. గతేడాది జులై నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు 8 నెలల్లో రాష్ట్రంలోని బాధితుల నుంచి ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) ఆధీనంలోని 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు 35,111 ఫిర్యాదులు అందాయి. బాధితులంతా కలిపి మొత్తంగా రూ.633.13 కోట్లు కోల్పోయారు. అంటే సగటున రోజుకు రూ.2.66 కోట్లు. ఇందులో పోలీసులు తిరిగి రాబట్టింది రూ.1.46 కోట్లు మాత్రమే. మరో రూ.61.59 కోట్లు నేరగాళ్ల పరం కాకుండా కట్టడిచేయకలిగారు.

సైబర్ క్రైం పోలీసుస్టేషన్లు: సైబర్ నేరాలను ఎదుర్కొనే కార్యాచరణపై పోలీసు శాఖ సీఎంకి అందజేసిన నివేదికలో ఈ వివరాలు పేర్కొంది. ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో సైబర్ నేరాల నియంత్రణ విభాగాన్ని ఏర్పాటు చేస్తామని, సైబర్ క్రైం ఇన్వెస్టిగేషన్ యూనిట్, సైబర్ ఫోరెన్సిక్ యూనిట్, సైబర్ థ్రెట్ ఇంటెలిజెన్స్ యూనిట్, ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ యూనిట్, జిల్లాకొకటి చొప్పున 26 సైబర్ క్రైం పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించింది.

8 నెలల్లో 677 కేసులు: సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన వారిపై 8 నెలల్లో 677 కేసులు పెట్టారు. అందులో 495 మంది నిందితుల్ని గుర్తించారు. కొందరిని అరెస్టు చేయగా, మరికొందరికి నోటీసులు ఇచ్చారు. దారుణమైన పోస్టులు పెట్టే 350 హ్యాండిల్స్ గుర్తించారు. వాటి నిర్వాహకులపై నిరంతర నిఘాకు ప్రత్యేకంగా సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నారు.

గంజాయి, మాదకద్రవ్యాల కట్టడి: గంజాయి, మాదకద్రవ్యాల కట్టడికి సరిహద్దుల్లో 20 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. 8 నెలల్లో స్మగ్లర్లపై 1,503 కేసులు పెట్టారు. 2,911 మందిని అరెస్టు చేశారు. 648 వాహనాలు సీజ్ చేశారు. గంజాయి స్మగ్లర్ల ఆస్తుల జప్తునకు 12 కేసుల్లో ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది.




నేరాల తగ్గుదల ఇలా: వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 2023 జులై నుంచి 2024 ఫిబ్రవరి మధ్య జరిగిన నేరాలతో పోలిస్తే, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 2024 జులై నుంచి 2025 ఫిబ్రవరి మధ్య జరిగిన నేరాల సంఖ్య తక్కువగా ఉంది.

ఆ వివరాలు:

నేరం 2023 జులై -2024 ఫిబ్రవరి2024 జులై -2025 ఫిబ్రవ తగుదల (శాతాల్లో) మహిళలపై నేరాలు 18,11416,8097.2 భౌతిక దాడులు12,293 11,207 8.8 ఎస్సీ, ఎస్టీలపై నేరాలు1,5921,445 9.2

# అప్సర కేసులో కోర్టు తీర్పు - సాయికృష్ణకు జీవిత ఖైదు

తెలంగాణ :పలనాడు జ్యోతి: తెలుగు రాష్ట్రాల్లో రెండేళ్ల కిందట తీవ్ర చర్చనీయాంశమైన అప్సర కేసులో కోర్టు సంచలన తీర్పునిచ్చింది. సాయికృష్ణను దోషిగా నిర్ధారించిన రంగారెడ్డి జిల్లా కోర్టు జీవిత ఖైదును విధించింది. అంతేకాదు.. సాక్ష్యాలు తారుమారు చేసినందుకు మరో ఏడు సంవత్సరాల అదనపు జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు వెల్లడించింది. 2023 జూన్‌లో శంషాబాద్‌లో జరిగిన అప్సర హత్య కేసు సంచలనం సృష్టించింది.

వివాహేతర సంబంధం

సరూర్ నగర్‌లో స్థానికంగా ఓ ఆలయంలో పూజారి అయిన సాయికృష్ణకు.. అప్సరతో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. నాలుగేళ్లుగా వాళ్ల బంధం కొనసాగింది. చివరకు పెళ్లి చేసుకోవాలంటూ ఆమె అతడిపై ఒత్తిడి తెచ్చింది. అయితే.. విషయం బయటపడితే తన పరువు పోతుందనే భయంతో ఆమెను పక్కా ప్రణాళిక వేసి సాయికఅష్ణ హతమార్చాడు. ఆపై శంషాబాద్ నుంచి మఅతదేహాన్ని కారులో తీసుకొచ్చి.. మ్యాన్‌హోల్‌లో వేసి పూడ్చేశాడు. ఆపై ఏమీ తెలియనట్టు ఆమె కనిపించడం



లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు అతడే నిందితుడని గుర్తించిన విషయం తెలిసిందే.

సినిమా అవకాశాల పేరుతో

చెన్నైకి చెందిన అప్సర కుటుంబం.. హైదారాబాద్‌కు వలస వచ్చింది. అప్పటికే అప్సర డైవోర్సీ. ఆమె తండ్రి కాశీలో స్థిరపడిపోగా.. తల్లితో కలిసి సరూర్‌నగర్‌లో ఓ ఇంట్లో అద్దెకు దిగింది. ఈ క్రమంలో ఇంటి దగ్గర గుడిలో పెద్దపూజారిగా పని చేస్తున్న సాయికఅష్ణతో పరిచయం ఏర్పడింది.

# బెట్టింగ్ యాప్‌లతో బౌలింగ్.. యువత క్లీన్‌బౌల్డ్

హైదరాబాద్ :పలనాడు జ్యోతి: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు యువతను అప్పుల ఊబిలోకి నెట్టి, ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. చిన్నప్పటి నుంచి కష్టపడి చదివి, ఉద్యోగంలో స్థిరపడి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన యువకులు ఈ యాప్‌ల వల్ల ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్నారు. "సులభంగా లక్షలు సంపాదిస్తాం" అనే ఆశతో మొదలైన ఈ ప్రయాణం, చివరకు అప్పులు, ఒత్తిడి, ప్రాణత్యాగంతో ముగుస్తోంది. బెట్టింగ్ యాప్‌ల ఆకర్షణ వెనుక మోసం : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ యాప్‌లు విస్తృతంగా వ్యాప్తి చెందాయి. టెలిగ్రామ్ గ్రూప్‌ల ద్వారా లింక్‌లు పంపి, మొదటి దశల్లో గెలుపు ఆశ చూపిస్తారు. ఆ తర్వాత దశల్లో పెద్ద మొత్తాలు పెట్టమని ఒత్తిడి చేస్తారు. డబ్బు సరిపోకపోతే లోన్ యాప్‌లను ప్రమోట్ చేస్తారు. యాప్ డిజైన్ కంపెనీ లాభాలకు అనుగుణంగా ఉంటుంది కాబట్టి ఓడిపోవడం ఖాయం. ఉదాహరణకు.. నిజామాబాద్‌లో 2024 అక్టోబర్‌లో ఒక కుటుంబంలో ముగ్గురు రూ.30 లక్షల బెట్టింగ్ అప్పు వల్ల ఆత్మహత్య చేసుకున్నారు. చట్టాలు ఉన్నా : భారత ప్రభుత్వం 2023 డిసెంబర్ నాటికి 581 యాప్‌లను నిషేధించింది. 174 బెట్టింగ్ యాప్‌లు, 87 లోన్ యాప్‌లు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, 2000లోని సెక్షన్ 69%ూ% ద్వారా ఈ చర్యలు తీసుకుంటోంది. తెలంగాణలో తెలంగాణ గేమింగ్ (సవరణ) చట్టం, 2017 ఆన్‌లైన్ జూదాన్ని నిషేధిస్తుంది.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# దోమల రహిత బుచ్చి సాధిద్దాం



బుచ్చిరెడ్డిపాలెం( పలనాడు జ్యోతి) మార్చి 26 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెంఉన్న డ్రైనేజి కాలువల్లో ఆయిల్ బాల్స్, మస్కిటో కిల్లర్స్.. – వ్యర్థ పదార్థాలు డ్రైనేజి కాలువలలో వేయకండి. – క్లీన్ బుచ్చిరెడ్డి పాళెం సాధనకు కృషి చేయండి. – ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో దోమల బెడద పరిష్కారానికి ప్రజల సహకారం కూడా అవసరమన్నారు ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి 13 వ వార్డు పరిధిలోని ఎస్ ఎస్ కళ్యాణమండప పరిసరాలలోని డ్రైనేజి కాలువలలో ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు మస్కిటో కిల్లర్ లిక్విడ్ స్ప్రే చేయించారు. దోమల నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. పాలిథిన్ కవర్లు, తాగి పడేసిన వాటర్ బాటిళ్లు, కొబ్బరి బొండాలు లాంటి వ్యర్థ పదార్థాలు డ్రైనేజి కాలువలలో వేస్తున్న కారణంగా మురుగునీటి ప్రవాహనికి అడ్డుపడి దోమల వ్యాప్తికి కారణం అవుతున్నాయన్నారు. స్థానికులు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల కార్యకర్తలు క్లీన్ బుచ్చి దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. నీరు నిల్వ వున్న చోట దోమల వ్యాప్తి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు బెలూం మల్లారెడ్డి, కత్తి శ్రీదేవి, షేక్ రహమత్ బాషా, చీర్ల ప్రసాద్, కో అప్షన్ సభ్యులు దస్తగిరి టీడీపీ నాయకులు పర్వీన్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు

# ఫాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్రవిచారణ జరపాలి

## బ్రదర్ గుత్తుల సాల్మన్ దొర, క్రైస్తవ సంక్షేమ సంఘం మార్గెరు



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుమంట్ర /పెనుగొండ: మార్చి 26: తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం కొంతమూరు, దివాన్ చెరువు వెళ్ళే ఫోర్త్ బ్రిడ్జి పెట్రోల్ బంక్ సమీపంలో విగత జీవిగా వెలుగు చూసిన క్రైస్తవ ఆరాధకులు, ప్రముఖ క్రైస్తవ ఆధ్యాత్మిక ప్రసంగికులు ప్రగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని బ్రదర్ గుత్తుల సాల్మన్ దొర, క్రైస్తవ సంక్షేమ సంఘం ఒక ప్రకటనలో కోరింది. ఈ ఘటనపై క్రైస్తవులకు, అభిమానులకు, ప్రజల్లో అనేకఅనుమానాలున్నాయన్నారు. సత్య క్రైస్తవ ప్రచార కారణంతో మృతికి కారణం అయ్యారనే సందేహాలు వ్యక్తమవు తున్నాయన్నారు.హిందూ,ముస్లిం,క్రైస్తవ,సిక్కు,బౌద్ధ మున్నగు సర్వమత వర్ణ వర్గ ప్రజలతో మమేకమై నిలిచిన స్వచ్ఛ భారత దేశంలో కుల,మత పరమైన దూషణలు, దాడులు,హత్యలు రాజ్యాంగ ప్రగతికి దోహదం కావని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి రాయితీ పొందండి




బుచ్చిరెడ్డిపాలెం (పలనాడు జ్యోతి) మార్చి 26 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలో ఉన్న ప్రజలకు మార్చి 31 లోపు ఆస్థి పన్ను చెల్లించండి – 50 శాతం రాయితి పొందండి సకాలంలో ఆస్థి పన్ను చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మార్చి 31 వ తేదీ లోపు ఇంటి పన్ను, పట్టణ పరిధిలోని ఖాళీ స్థలాల పన్ను చెల్లించిన వారికి 50 శాతం రాయితి కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, వైస్ ఛైర్మన్ పఠాన్ నస్రీన్ పాల్గొన్నారు

# ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు జయచంద్ర నాయుడు పుట్టినరోజు సందర్భంగా పేద పిల్లలకు అన్నదానం



కావలి పలనాడు జ్యోతి కావలి :కావలి పట్టణం నివాసులు ప్రముఖ వ్యాపారవేత్త, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, సంయుక్త సేవా సంస్థ సభ్యులు వేలూరు జయచంద్ర నాయుడు పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి హరినాథ్ రెడ్డి , సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని విద్యార్థులకు భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ యొక్క సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అన్నదానం చేసిన దాత జయచంద్ర నాయుడుకి ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నానని చెప్పారు. జయచంద్ర నాయుడు గత 5 సంవత్సరాల నుంచి సంయుక్త సేవా సంస్థ, సంయుక్త నృత్య కళా ద్వారా పేదలకు, నృత్య కళా కారులకు అనేక విధాలుగా సేవలు అందిస్తూ ఉన్నారని తెలిపారు. యువతకు స్వయం ఉపాధి కల్పన కోసం ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని, మహిళా సాధికారత కోసం కుట్టు మిషన్లు కూడా తమ యొక్క సంస్థ ద్వారా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. దీనిలో భాగంగానే పేద పిల్లలకు అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వేలూరు జయచంద్ర నాయుడుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని,ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

# నూతన భవనానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్



కావలి (పలనాడు జ్యోతి ) మార్చి 26 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం ఉదయగిరి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో 27 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న భవనానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్ను బోయిన చంచల బాబు యాదవ్ ఉదయగిరి ఎంపీపీ మూలే పద్మజా మూలే వినయ్ రెడ్డి, మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, ఎంపీడీవో అప్పాజీ, స్థానిక మండల నాయకులు, అధికారుల సారధ్యంలో పురోహితుల సమక్షంలో నడుమ కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు అనధికారులు కూటమి నేతలు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు న్యుతన చట్టం తేవాలి




కావలి( పలనాడు జ్యోతి మార్చి 26 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి ఎన్నికల సందర్భంగా ఏన్డీయే క్షుటమి కౌలు రైతుల రక్షణ కోసం కౌలు చట్టం తేస్తామని హామి ఇచ్చారని ఇంత వరకు అచరణలోకి తీసుకురాలేదని న్యుతన కౌలు చట్టం తీసుకుర?వాలని ఏపి కౌలు రైతు సంఘం పిలుపు మేరుకు బుదువారం బుడమగుంట సచివాలయం సిబ్బందికి వినతి పత్రం సమర్పించిన ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు .రైతులు పండించిన పంటను కొనుగొలు కేంద్రల్లో అమ్ముకునే పరిస్థితి లేదని కౌలు రైతులకు న్యుతన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పార్మర్ రిజస్టర్లో క్షుడా కౌలు రైతులను నమ్మెద్ చేయటం లేదు పార్మర్ రిజిస్టర్ లోనమ్మెదయిన రైతులకు మాత్రమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వ్యవసాయ ఉద్వాన పిఏం కిసాన్ అన్నదాత సుఖిభవ పథకాలు బ్యాంక్ లు జారీ చేసే సున్నా వడ్డీ పంట రుణాలు వర్తస్తాయని చెప్పుతున్నారు అత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులకు దుర్తింపు కార్డులు లేకపోయిన పంచనామా రిపోర్ద్ అదరంగా భాధిత కుటుంబానికి ర్షు 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి అదుకోవాలి అన్నదాత సుఖిభవ పథకం క్రింద భ్షుమి లేని ప్రతి కౌలు రైతులకు ర్షు 20 వేలు అందించాలి ప్రకృతి విపత్తుల సంబవించి పంటలు దెబ్బతిన్నప్పుడు ఇచ్చే భీమా పరిహారాలు ఇన్పుట్ సబ్సీడిలు కౌలు రైతులకు అందించాలి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామి అదికార?లోకి వచ్చిన తర్వాత వాగ్దానం తక్షణమే అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమనికి ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు నారయణ స్వామి వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కృపానందంకు పలువురు నివాళులు

కొల్లూరు:పలనాడు జ్యోతి: బాపట్ల జిల్లా కొల్లూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు, సిపిఎం సీనియర్ నాయకులు అమర్తలూరు కృపానందం మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ రోజు మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు కృపానందం భౌతికకాయానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి, స్థానిక సిపిఎం నాయకులు నరసింహారావు, తదితరులు పూలమాలలు వేసి ఆయనకు నివాళులర్పించారు.

# ఘనంగా శెట్టిబలిజ జాతి పిత దొమ్మేటి వెంకట రెడ్డి 97 వ వర్ధంతి






అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 26 :నేడు వెంకట రెడ్డి వర్ధంతి సందర్భంగా పలువురు వారి సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుండి విచ్చేసిన అఖిల భారత గౌడ సంఘం అధ్యక్షులు కోళ్ల ఈశ్వర ప్రసాద్,భారతీయ గీత కులాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి, డాక్టర్ రాయుడు శ్రీ రామ చంద్ర మూర్తి,అమలాపురం అడ్వకేట్ మట్టపర్తి మురళీ కృష్ణ, నరసాపురం కి చెందిన ప్రముఖ అడ్వకేట్ కట్టా వేణుగోపాల్ కృష్ణ,రాయుడు శివ,దొమ్మేటి సూర్యనారాయణ ( పండు ),కాండ్రే కుల శ్రీను,కడలి శ్రీనివాస్ తదితరులు శ్రద్ధంజలి ఘటించి వారి ఆశయాలను కొనసాగించాలని కొనియాడారు. నిస్వార్థ చింతన,సేవా దృక్పధం అలవర్చు కోవాలని,ప్రతి ఒక్కరూ విద్యాపరంగా తప్పక ముందుకు వెళ్లాలని కోరారు. అలాగే రాజకీయ పరంగా అందరూ ఐక్యత,సఖ్యత కల్గి ఆత్మ గౌరవం తో నడుచు కోవడం,జాతి మనుగడకు అవసరమని నాటి రోజుల్లోనే వెంకటరెడ్డి పునాదులు వేసిన సంగతి అందరికి తెలిసిందేనని అల్లవరం మండల బోడసకుర్రు కు చెందిన భారతీయ గీత కులాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి పేర్కొన్నారు.

# సమిష్టిగా కేవీబి పురం మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం

## ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఎమ్మెల్యే ఆదిమూలం


## బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



కేవీబీపురం పలనాడు జ్యోతి ఐకమత్యంతో సమిష్టిగా కేవీబీ పురం మండలాన్ని సమగ్ర అభివృద్ధి చేసుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిచ్చాటూరు నాగలాపురం మండలాలలో పర్యటించారు. ఉదయం 10 గంటలకు పిచ్చటూరు టీచర్స్ కాలనీకి చేరుకొని పది రోజుల క్రితం మరణించిన యువకుడు ఈశ్వర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పుష్పాంజలి ఘటించారు. అక్కడ నుండి కేవీబి పురం ఎంపీడీఓ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో విభేదాలు మాని, అభివృద్ధికి సహకరించాలని నేతలను, ప్రజా ప్రతినిధులను కోరారు. అలాగే మన చంద్రన్న ప్రభుత్వం అమలు చేయనున్న సొంత ఇల్లు లేని పేదలకు 3 సెంట్లు ఇంటి పట్టాల పంపిణీ, పక్కా ఇళ్లు నిర్మాణం, కొత్త రేషన్ కార్డు, కొత్త ఫించను పంపిణీ పథకాలను కుల,మత, రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేసేందుకు కృషి చేయాలన్నారు. తద్వారా ప్రభుత్వానికి, తెలుగుదేశం పార్టీకి మంచి పేరు తేవాలని, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ అయ్యే విధంగా స్థానిక నేతలు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దిశా, నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అక్కడ నుండి వగత్తూరు చేరుకొని ఏపీ మోడల్ స్కూల్ ఛైర్మన్ అవసరం సురేష్ మాతృమూర్తి జయలక్ష్మి చిత్రపటానికి ఎమ్మెల్యే పుష్పాంజలి ఘటించారు. అనంతరం సురేష్ ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండపేట పట్టణంలో శెట్టిబలిజ జాతిపిత శ్రీ దొమ్మేటి వెంకటరెడ్డి గారి 97వ వర్ధంతి వేడుకలు




మండపేట మార్చి 26 పలనాడు జ్యోతి ప్రతినిధి బర్మా కేసరి స్వర్గీయ శ్రీ దొమ్మేటి వెంకట రెడ్డి గారి 97 వ వర్ధంతి సభ వికాస్ శెట్టిబలిజ కల్యాణ మండపం మండపేట అభివృద్ధి కమిటి అధ్యక్షులు శ్రీ కొప్పిశెట్టి శ్రీనివాస్ ఆద్వర్యం లో ఘన నివాళులు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బిసి, ఓ బి సి ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ గుత్తుల వీర బ్రహ్మం మాస్టారు,సెక్రటరీ మెడిశెట్టి వెంకట సాయి బాబా, రూరల్ మండల అధ్యక్షులు నురుకుర్తి వెంకటేశ్వరరావు , వనుం పార్థ సారధి, మారెడుబాక ప్రెసిడెంట్ మట్టపర్తి గోవిందరాజు, కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, సొసైటీ మాజీ ప్రెసిడెంట్ పెంకె గంగాధర్, మాజీ దేవస్థానం ప్రెసిడెంట్ సూరంపుడి సత్య ప్రసాద్, టౌన్ శెట్టిబలిజ సంఘ అధ్యక్షులు పంపన శ్రీను, సూరంపూడి రామ మోహనరావు,గుత్తుల శ్రీరాములు, సంఘ నాయకులు నామాల చంద్ర రావు, కోట వెంకట్రావు, సూరంపుడి గనిరాజు, నామాల సత్య నారాయణ, కురుపుడి రామ కృష్ణ, చొల్లంగి సూరిబాబు, జిత్తుగ సూరిబాబు, చెల్లబోయిన అప్పన, ఇళ్ల ఆంజనేయులు, కుడిపుడి అంజిబాబు, లాయర్ గుత్తుల నాగరాజు, చెల్లబొయిన సత్య నారాయణ, ఇళ్ల నరసింహమూర్తి, సూరంపుడి వెంకట్రావు, వాసంశెట్టి గోవింద రాజు, చెల్లబొయున అప్పారావు మరియు సంఘీయులు పాల్గొన్నారు.

# బీఎస్పీరాష్ట్ర కార్యదర్శి గా వరగాని ఏడుకొండలు.



అమరావతి పలనాడు జ్యోతి బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని మార్చి 24వ విజయవాడలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ప్రకటించారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నూతన కార్యవర్గంలో పల్నాడు జిల్లా పెదకూరపాడు కు చెందిన వరగాని ఏడుకొండలు ని రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భం పురస్కరించుకొని వరగాని ఏడుకొండలు పత్రికా ప్రకటనలో బి.ఎస్.పి రాష్ట్ర నూతన కార్యవర్గంలో రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ కి తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర కో ఆర్డినేటర్ బక్కా పరంజ్యోతికి మరియు రాష్ట్ర కో ఆర్డినేటర్ జె. పూర్ణ చంద్రరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర అధ్యక్షులు తనకు ఇచ్చినటువంటి బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ రాష్ట్రంలో పార్టీని శక్తివంతంగా నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానని రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

RNI No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
తెలుగు దినపత్రిక
గురువారం.27.03.2025

# ప్రముఖ న్యాయవాది పొందుగల చైతన్య కు డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ పురస్కారం అవార్డ్ కు ఎంపిక



తెనాలి( పల్నాడు జ్యోతి ) మార్చి 26 ప్రతి సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని రాష్ట్రంలో సామాజికంగా వెనుకబడిన వారికి అండగా ఉంటూ వారికి సేవ చేస్తున్న వారిని గుర్తించి వారిని ఘనంగా సత్కరిస్తున్న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల సంఘం వారు సంయుక్తంగా ప్రముఖ న్యాయవాది మరియు మాల యువసేన రాష్ట్ర అధ్యక్షులు పొందుగల చైతన్య ని అంబేద్కర్ పురస్కార అవార్డ్ కి ఎంపిక చేయడం జరిగింది ఈ నెల 30 వ తారీఖున ఒంగోలు దగ్గర తూర్పు నాయుడుపాలెం లో ఉదయం 10.00 గంటలకు ఈ అవార్డ్ ని ప్రదానం చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు చైతన్య కి ప్రత్యేకఆహ్వానం పంపినారు

# ఇఫ్తార్ విందుకు ఆహ్వానం



కావలి (పలనాడు జ్యోతి) మార్చి 26 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కావలి నియోజకవర్గంలోని ముస్లిం సోదరసోదరీమణులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మార్చి 28వ తేదీ శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు కావలి పట్టణం ముసునూరులోని తన నివాసం వద్ద ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ ఇఫ్తార్ విందులో పాల్గొనవలసినదిగా కావలి నియోజకవర్గంలోని మీడియా మిత్రులను పేరు పేరునా ఆహ్వానిస్తున్నాము.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు



రాజోలు :పలనాడు జ్యోతి: వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. బుధవారం శివకోడు, రాజోలు, పొదలాడ, బి.సావరం, కడలిలో ఆరు ఓవర్ హెడ్ ట్యాంకులను ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గంలో మంచినీటి ఎద్దడి లేకూండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతీ ఇంటికి మంచినీటి సరఫరాలో భాగంగా ఆరు ఓవర్ హెడ్ ట్యాంక్‌లు ప్రారంభించామని అన్నారు. 60 గ్రామ పంచాయతీలో భూగర్భ జలాలు ఉప్పుమయం అవడం వల్ల తాగునితీ సమస్యలు అధికమైనాయని అన్నారు. కరెంట్ సరఫరా ఉంటేనే నీటి సరఫరా జరుగుతుందన్నారు. దీనికి రాజోలు నియోజకవర్గ వ్యాప్తంగా 260 ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమన్నారు. వేసవిలో అవసరం అయిన చోట ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి లో ఓల్టేజ్ లేకుండా పిటిఆర్ కెపాసిటీ పెంచడానికి చర్యలు చేపట్టామన్నారు. సబ్ స్టేషన్‌ల వల్ల లో ఓల్టేజ్ నిర్మూలించగలమన్నారు. ఇందులో భాగంగానే రెండు కొత్త విద్యూత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. తాగునీటి సమస్యకై రానున్న రోజుల్లో రూ.1650 కోట్లతో ధవళేశ్వరం నుంచి డైరక్ట్ పైప్ లైన్ సుమారు 90 కిలోమీటర్ల పైప్‌లైన్‌కు ప్రతిపాదనలు చేసినట్లు తెటలిపారు. అది పూర్తి అయితే రాజోలు నియోజకవర్గం సశ్యశామలం అవుతుంది.రాజోలు నియొజక వర్గాన్ని మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డెల్టా ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాస్, డిసి ఛైర్మన్ పినిశెట్టి బుజ్జి, శివకోడు సర్పంచ్ నక్కా రామారావు, జనసేన సినియర్ నాయకులు దిరిశాల బాలాజీ, చాగంటి స్వామి పలువురు పాల్గొన్నారు.

# రైతులతో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సమావేశం



అమర్తలూరు (బాపట్ల) :పలనాడు జ్యోతి: మండలం కూచిపూడి లాకులు వద్ద బుధవారం ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేమూరి శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్ కు చివరి ఎకరా వరకు నీరు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. దానికి సంబంధించి కాలువల మీద ఏదైనా పనులు ఉంటే కనుక ఎస్టిమేషన్స్ వేసి వెంటనే పంపించాలి. ఈ సమ్మర్ సీజన్ అయిపోయే సరికి పనులు మొత్తం పూర్తయిపోవాలి అని కోరారు. అలాగే రైతు సోదరుల నుంచి వచ్చినటువంటి విన్నతులను స్వీకరించి అధికారులతో మాట్లాడి ఆ పనులు కూడా పూర్తయ్యే విధంగా చేయాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డ్రైనేజీ అధికారులు, వేమూరు నియోజకవర్గం లోని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణాల చెక్కు అందజేత



చీరాల : పలనాడు జ్యోతి:అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు చీరాల ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పిఎం అజరు పథకం ద్వారా మంజూరైన సబ్సిడీ రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం పిఎం అజరు పథకం ద్వారా 12 మంది సభ్యులకు రూ.20 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం కె.మధుసూదన్ రావు, డిఆర్‌డిఎ, వెలుగు బాపట్ల క్లస్టర్ కోఆర్డినేటర్ సుబ్బారావు, ఉన్నతి అధికారి ఫణి, చీరాల ఎపిఎం కడెం మధు సూదన్‌రావు, వేటపాలెం ఎపిఎం కాటి అంజిబాబు, సిసిలు, విఎఎలు , పాల్గొన్నారు.

# టిడిపి-వైసిపి దాడులు - రామగిరిలో 144 సెక్షన్



రాప్తాడు (అనంతపురం) :పలనాడు జ్యోతి: రామగిరిలో ఎంపీపీ ఎన్నికకు సంబంధించి బి ఫాం అందజేసేందుకు బుధవారం ఎంపీడీ ఓ ఆఫీస్ కు వెళ్లిన వైసీపీ నాయకుల పై టీడీపి నాయకులు దాడులు చేసి వాహనాలు ధ్వంసం చేశారు. దీంతో పాటు వైసీపీ నాయకులు ను ఎంపీడీవో కార్యాలయంలో నిర్బంధం చేశారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలంలో ఎమ్మెల్యే పరిటాల సునీత వర్గీయులు ఎంపీపీ ఎన్నికకు సంబంధించి బి ఫారం అందజేసేందుకు వెళ్లిన న్యాయవాది, వైసిపి నాయకులపై విచక్షణారహితంగా దాడి చేశారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కి చెందిన వాహనాన్ని ధ్వంసం చేశారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వాహనంలో లీగల్ సెల్ నాయకుడు న్యాయవాది కురుబ నాగిరెడ్డి, రాప్తాడు వైస్ ఎంపిపి బోయ రామాంజనేయులు, వాలంటరీ విభాగం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ముష్టి కోవెల హరినాథ్ రెడ్డి ముగ్గురు కలిసి బీఫామ్ అందజేసేందుకు రామగిరి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడ ఉన్న టిడిపి నాయకులు వీరి వాహనంపై దాడి చేసి ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా బోయ రామాంజనేయులు, ముష్టికోవెల హరినాథరెడ్డిని కొట్టుకుంటూ ఎంపీడీవో కార్యాలయంలో నిర్బంధించారు. బయట ఉన్న న్యాయవాది నాగిరెడ్డిపై కూడా దాడి చేసి ఎంపీడీవో కార్యాలయంలోకి లాక్కెళ్లి బంధించారు. ప్రస్తుతం పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా ఉంది. దీంతో సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు రామగిరి లో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.

# పారిశుధ్య కార్మికులకి దుస్తులు పంపిణీ.



కొల్లిపర పలనాడు జ్యోతి కొల్లిపర మండల కేంద్రమైన కొల్లిపర గ్రామంలో పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కొల్లిపర సర్పంచ్ పిల్లి రాధిక, వైస్ సర్పంచ్ అవుతూ కృష్ణారెడ్డి. గ్రామ సెక్రెటరీ అలకనంద. మరియు గ్రామ వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# రుణమేళాకు హాజరైన వారి దరఖాస్తులను పరిశీలిస్తున్న బ్యాంక్ అధికారులు... కార్పోరేషన్ రుణాలకు 140 మంది హాజరు. ఎంపీడీవో కె.సరోజనిదేవి....



రెంటచింతల పలనాడు జ్యోతి రెంటచింతల, (మార్చి 26 ) : రుణమేళాలో భాగముగా 2024-25 సంవత్సరమునకు రెంటచింతల మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు మార్చి 26 2025న క్రెడిట్ క్యాంపు నిర్వహించడమైనది. మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం వివిధ కార్పోరేషన్ రుణాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారు 140 మంది హాజరైనట్లు ఎంపీడీవో కె.సరోజనిదేవి చెప్పారు. క్రెడిట్ క్యాంపు నందు యూనియన్ బ్యాంక్ రెంటచింతల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రెంటచింతల చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంక్, రెంటచింతల మరియు కంభంపాడు యూనియన్ బ్యాంక్ తుమ్రుకోట బ్యాంకు మేనేజర్లు ఎంపీడీవో గారు విస్తరణాధికారి పి ఆర్ అండ్ ఆర్ డి గారు మరియు కార్యాలయపు సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొనినారు. సదరు క్రెడిట్ క్యాంపు నందు బీసీ ఈ బీసీ రెడ్డి కమ్మ కాపు కులములకు సంబంధించిన లబ్ధిదారులు పాల్గొనినారు ఆంధ్రాబ్యాంక్ రెంటచింతల క్రింద 48 దరఖాస్తులు ఎస్బిఐ రెంటచింతల క్రింద 22 దరఖాస్తులు సిజిజిబి రెంటచింతల క్రింద 13 దరఖాస్తులు ఆంధ్ర బ్యాంకు తుమ్మురు కోట క్రింద 15 దరఖాస్తులు సిజి జిబి కంభంపాడు క్రింద 42 దరఖాస్తులు వచ్చినవి.ఎస్బిఐ, యూనియన్, సీజీబీ బ్యాంక్లకు చెందిన మేనేజర్లు అంజినాయక్ శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, గోపాల్, ఈవో పీఆర్డీ శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేంపాటి భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం



పలనాడు జ్యోతి - పొన్నూరు: గుంటూరు జిల్లా పొన్నూరు టౌన్ లో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా తాటిపర్రు కు చెందిన వేంపాటి భాగ్యలక్ష్మి 4వ వర్ధంతి సందర్భంగా నిడుబ్రోలు రైల్వే స్టేషన్ దగ్గర అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది సంస్థఅధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ ఆకలిని తీర్చడం గొప్ప మనసున్న సహాయం ఇలాంటిఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భర్త వేంపాటి సుబ్బారావు కుమారులు రాజేష్ ఆంజనేయులు కుమార్తెలు సర్వేశెట్టి రమాదేవి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమాలు చేసి తోటి వారికి సహాయం చేయగలరని కోరారు మేము చేసే కార్యక్రమాల్లో మీరు కూడా భాగస్వామిలు అవుతారని ఈ కార్యక్రమంలో ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయ్ కుమార్ ,గోపిశెట్టి సురేష్, చిల్లా అనిల్ నాయుడు పాపన సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు అన్నదానం రక్తదానం చేయాలని అనుకున్న వాళ్లు సంప్రదించండి 8333089722

# ఉగాది ఉత్సవాలకు శ్రీశైలం ముస్తాబు



శ్రీశైలం :పలనాడు జ్యోతి: శ్రీశైలం క్షేత్రం కన్నడ యాత్రికులతో నిండిపోయింది. నల్లమల అడవులు యాత్రికుల పాదయాత్రలో నిండిపోయాయి. జనాల ఏర్పాట్ల సౌకర్యాల కల్పనలో ఆలయ అధికారులు నిమగమయ్యారు. శ్రీశైలంలో నేటి నుండి ఉగాది ఉత్సవాలు వైభవంగా ప్రారంభం అవుతున్నాయి. నేటి నుండి ఉగాది వేడుకలకు శ్రీశైల క్షేత్రం అని ఏర్పాట్లతో ముస్తాబయింది. ఇప్పటికే అధిక సంఖ్యలో కాలినడకన చేరుకున్న కర్నాటక, మహారాష్ట్ర యాత్రికులే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వస్తున్నారు. అలాగే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా విశ్రుత ఏర్పాట్లు చేయడం జరిగింది. అదేవిధంగా ఉత్సవాల్లో ప్రతిరోజు స్వామి అమ్మవార్లకు వాహన సేవ అమ్మవారికి విశేషాలంకారాలు జరుగునున్నాయి. ఈ నెల 29వ తేదీన ప్రభోతవం కన్నడ యాత్రికులు వీరాచార విన్యాసాలు మొదలైనవి చేయబడతాయి. 30వ తేదీ ఉగాది పర్వదినం రోజున ఉదయం వంచాంగ శ్రవణము, సాయంకాలము రథోత్సవం జరగనున్నాయి. ప్రధానంగా 27.3.25న స్వామి అమ్మవార్లు బఅంగి వాహన సేవ మహాలక్ష్మి అలంకారము, 28 న మహా దుర్గా అలంకారంలో కైలాస వాహన సేవ, 29 న ప్రభోత్సవం, మహా సరస్వతి అలంకారంలో నంది వాహన సేవ, 30న ఉగాది పర్వదినాన ఉదయం పంచాంగ శ్రవణము, రథోత్సవము, శ్రీ రమవాణి సేవిత రాజరాజేశ్వరి అలంకారాన్ని ఏర్పాటు చేయబడును. ఉగాది పర్వదినాలలో నాగులూటి, పెద్ద చెరువులో కర్నాటక, మహారాష్ట్ర స్వచ్ఛంద సంస్థల వారు తోపాటు శ్రీశైలం శివసేవా సమితి (సుండిపెంట) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడి నుండి భీమునికొలను మీదుగా కైలాస ద్వారము, హటకేశ్వరం, సాక్షి గణపతి శ్రీశైలం వరకు 42 కిలోమీటర్ల మేర కాలు నడకన వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యము ఏర్పడకుండా దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటులో సిద్ధంగా ఉన్నాయి. కైలాస ద్వారం వద్ద 5000 సామర్థ్యం గల 8 సెంటెక్స్ ట్యాంకులను ఏర్పాటు చేయడం జరిగింది. వీటి అదనంగా 20 వేల లీటర్ల సామర్థ్యం గల ఆర్సీసీ నీటి ట్యాంకులను కూడా వినియోగించడం జరుగుతుంది. వీటన్నిటికీ కూడా ట్యాంకర్ల ద్వారా అనునిత్యం నీటి సరఫరా చేయడం జరుగుతుంది. భక్తులు చేరేందుకు వీలుగా చలువ పందిరర్ల లో కైలాస ద్వారము, హ టకేశ్వరం, టోల్గేట్ వద్ద బసవ వనం, సిబ్బంది వసతి గఅహాల వద్ద బాల గణేష్ వనము, పాతాళగంగ మార్గంలోని శివదీక్ష శిబిరాలు, ఆలయ పుష్కరణ వద్ద శ్రీ పర్వత వనము, ఆలయము దక్షిణ మాడవీధి వద్ద రుద్రాక్ష వనము, శివాజీ గోపురం ఎదురుగా శివాజీ వనము, మల్లమ్మ కన్నీరు మొదలగు చోట్ల పందిర్లను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా కాలిబాట మార్గంలోని వెంకటాపురం, నాగులూటి, దామర్లకుంట, పెద్దచెరువు, కైలాస ద్వారం మొదలైన చోట్ల చలువ పందిర్లు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉంచారు. భక్తులను రద్దీ ని దఅష్టిలో ఉంచుకొని చలువ పందిర్ల వద్ద ఆరుబయలు ప్రదేశాలలో తాత్కాలిక విద్యుత్ కరణ ఏర్పాటు చేయబడింది. కాలిబాటలో నాగులూటి, పెద్ద చెరువు, కైలాస ద్వారం మొదలైన చోట్ల కూడా జనరేటర్లు ఏర్పాటు చేసి తాత్కాలిక విద్యుత్వికరణను ఏర్పాటు చేశారు. అలాగే మంచినీటి సరఫరా ఉగాది మహౌత్సవాలలో రోజుకు ఒక కోటి 36 లక్షల 20వేల లీటర్ల నీటిని సరఫరా చేయడం జరుగుతుంది. క్షేత్ర పరిధిలో మహాశివరాత్రి ఏర్పాట్లు చేయబడిన మంచినీటి కొళాయిలన్నిటిని ఉగాది పర్వదినాలలో వినియోగించుకునే విధంగా వీలు కల్పించబడింది. తాగునీటికై క్షేత్ర పరిధిలో 36 ఆరో ప్లాంట్లను కూడా యాత్రికులకు అందుబాటులో ఉంచారు. వైద్య సేవలను భక్తులకు తగ్గట్టుగా అవసరమైన మందులను దేవస్థానం వైద్యశాలలో అందుబాటులో ఉంచడం జరిగింది. అదేవిధంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కూడా భక్తులు వైద్య సేవలను పొందవచ్చు. వాహనాల పార్కింగ్ లు :- గణేష్ సెంట్రల్ పార్కింగ్ బస్సులు నిలుపుకునేందుకు సదుపాయాలు కల్పించబడ్డాయి. జిల్లా పరిషత్ పాఠశాల సమీప ప్రాంతము హెలిపాడ్ ఏరియా, ఆగమ పాఠశాల ఎదురుగా, ఆర్టీసీ బస్టాండ్ వెనుక ప్రాంతము, విభూది మఠము, ఫిల్టర్ బ్లడ్, గణేష్ సధన్ ఎడమవైపు,వేమారెడ్డి మల్లమ్మ మందిరము, కొత్త వాసవి సత్రం దగ్గర పలు ప్రదేశాలలో భక్తుల వాహనాలను నిలబడడానికి ఏర్పాట్లు చేశారు. పారిశుద్ధ్యం నిర్వాహన గాను మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో విధంగా కార్యచరణ ప్రణాళిక రూపొందించి ఆ దిశగా చర్యలు తీసుకోవడం జరిగింది. సిబ్బంది ని ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు చెత్తాచెదాలను తొలగించడంతో అవసరమైన సిబ్బంది ని అందుబాటులో ఉంచడం జరిగింది. క్షేత్ర పరిధిలో పల్లెచోట్ల శాశ్వతం మరుగుదొడ్లను భక్తులు వినియోగించుకునేందుకు వీలుగా అందుబాటులో తీసుకోవడం జరిగింది. పారిశుద్య నిర్వాహణ గాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 67 ప్రదేశాలుగా విభజించడం జరిగింది. సూచిక బోర్డుల ను భక్తులకు సమాచారాన్ని తెలియజేసేందుకు అవసరమైన అన్ని చోట్ల కూడా తెలుగు భాషతో పాటు కన్నడ, హిందీ, ఆంగ్ల భాషలలో సూచిక బోర్డుల ను ఏర్పాటు చేయబడ్డాయి. స్వచ్ఛంద సేవకుల సహకారం తో భక్తులకు సేవలను అందించేందుకు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛంద సేవకుల సహకారాన్ని తీసుకోవడం జరుగుతుంది. సాంస్కఅత కార్యక్రమాల్లో బాగా ఉత్సవాలలో భక్తులను అలరించేందుకు దక్షిణమాడ వీధిలో గల ఉద్యానవనము, ఆలయ పుష్కరణీ వద్దగల బ్రాహ్మరి కళావేదిక వద్ద, శివ దీక్ష శిబిరాల వద్ద, దేవస్థానము గో సంరక్షణ శాల సమీపంలో గల యాంఫీ థియేటర్ వద్ద పలు కన్నడ సాంస్కఅతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రఖ్యాత నేపథ్య గాయని గాయకుల చేత కన్నడ భక్తి సంగీత విభావరి, కన్నడ భక్తి రంజని, ప్రవచనాలు మొదలగు కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. సమన్వయ సమావేశం ఉగాది మహౌత్సవాల ఏర్పాట్లకు సంబంధించి ఈనెల 8వ తేదీన విజయపురి (బీజపూర్ )కర్ణాటక, మహారాష్ట్ర భక్తుల బఅందాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీశైలం జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్న సిద్ధరామ శివాచార్య మహాస్వామి వారు కూడా ఈ సమావేశానికి విచ్చేయడం జరిగింది.

# పోక్సో చట్టంపై అవగాహన సదస్సు



కొల్లిపర పలనాడు జ్యోతి : మండల కేంద్రమైన కొల్లిపర గ్రామంలో మండల పరిషత్ కార్యాలయంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెనాలి జూనియర్ సబ్ జడ్జి శ్రీ ఎస్ కె షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోక్సో చట్టం అనేది లైంగిక నేరాల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించే భారతీయ చట్టం అని, బాల బాలికలపై లైంగిక వేధింపులకు సంబంధించి లైంగిక నేరాలు నుండి పిల్లల రక్షణ కల్పిస్తుందని, తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్లు మరియు మహిళా పోలీసుల అందరూ బాల బాలికలకు మంచి చెడు స్పర్శల గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఎస్ఐ పి కోటేశ్వరరావు మరియు న్యాయవాదులు బేతాళ ప్రభాకర్ అనిల్ పాల్గొన్నారు.

# నవోదయలో సీటు సాధించిన క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామ విద్యార్థి చైతన్య పబ్లిక్ స్కూల్లోఐదో తరగతి చదువుతున్న విద్యార్థి ఆవుల శివ ధనుష్ రెడ్డి.



క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 26. ఈ యేడాది జనవరి 18 న 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి ప్రభుత్వం నిర్వహించిన జవహర్ నవోదయ ఎంట్రన్స్ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించాడు.పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థి ఆవుల శివ ధనుష్ రెడ్డి తల్లిదండ్రులనుఅభినందించారు..ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థికి నవోదయ కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భద్రాచలం గ్రామపంచాయతీ ఈఓ పై చర్యలు తీసుకోవాలి సిపిఐ ఎంఎల్ ప్రజా పంత మాస్ లైన్ పార్టీ డిమాండ్....




పల్నాడుజ్యోతి : భద్రాచలం మార్చి 26, ఏజెన్సీ చట్టాల్ని తుంగలో తొక్కి ఇస్తారంగా బిల్డింగులు కడుతున్న వాటిపై చర్యలు తీసుకోకుండా వ్యవహరించిన ఈవో నిర్లక్ష్య వైఖరివల్లనే ఈ బిల్డింగుమరణాలు జరిగాయని కారుకులైన ఈఓపై కలెక్టర్ చర్యలుతీసుకోవాలనిసంబంధిత అధికారులు సహాయక చర్యలు చేపట్టాలనిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంట పార్టీ డిమాండ్ చేసింది భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఆఫ్టర్ బిల్డింగులు నిర్మాణాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులని కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యం అని గ్రామపంచాయతీ ఈవో కు అనేక సందర్భాల్లో దరఖాస్తులు చేసిన పై అధికారులు వచ్చినప్పుడు మొరపెట్టుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించారుఆ ఫలితంగా భద్రాచలం పట్టణంలో ఈరోజు బిల్లింగ్ కుప్పకూలి ఏడుగురు మృతికి కారుకులైన గ్రామపంచాయతీ ఈఓపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటు తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సహాయక చర్యల్ని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు

# సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేజర్ల.



కోవూరు (పల నాడు జ్యోతి )మార్చి 26 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా వేదయపాలెం లోని వారి క్యాంపు కార్యాలయం నందు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి. వీరితో పాటు ఐటీడీపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ రసూల్,కోవూరు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటూరి విజయ్, ఇందుపూరు మురళి కృష్ణ రెడ్డి,గొర్రెపాటి నరసింహ,పంతగిరి వెంకటేష్ తదితరులు కూడా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు

# సమగ్ర విచారణ జరిపించాలి ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు



పల్నాడుజ్యోతి : భద్రాచలం పట్టణం లో భవనం కూలిపోయిన దాని గురించి సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ తో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఫోన్లో మాట్లాడి తక్షణమే కూలిపోయిన భవనంలో ఇరుక్కుపోయిన కార్మికులను రక్షించాలని కలెక్టర్ ను ఆదేశించారు పోలీస్ రెస్క్యూటివ్ ఫైర్ అధికారులు అందరూ అక్కడే ఉండి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆదేశించారు

# ఒంగోలు నగర సమస్యలు పరిష్కరించాలి



ఒంగోలు :పలనాడు జ్యోతి: ఒంగోలు నగరంలో దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని. వాటికి అవసరం అయిన నిధులు కేటాయించాలని సిపిఎం డిమాండ్ చేసింది. మార్చి 8నుంచి 17 వరకు సిపిఎమ్ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో గుర్తించిన సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల రాజకీయ పార్టీలు నిర్లక్ష్యంగా ఉన్నాయని ఆరోపించారు. దశాబ్దాలుగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో నాయకులు జి రమేష్, రమాదేవి, కల్పన, ఎస్ డి హుస్సేన్, టి మహేష్,కె శ్రీనివాసరావు,దామా శ్రీనివాస రావు, టి భక్తసింగ్ రాజు, కె విశ్వ సేన్, ఎస్ ఇంద్రజ్యోతి, బాలచంద్రం, మాలకొండయ్య నగరంలోని పలు కాలనీలకు చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల నర్సుకు ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స




గిద్దలూరు :పలనాడు జ్యోతి: గిద్దలూరు ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలలో విధుల్లో ఉన్న మెడికల్ నర్సింగ్ సూపరింటెండెంట్ అనారోగ్యానికి గురికాగా తమ వైద్యశాలలో సరయిన వసతులు లేనికారణంగా ప్రయివేటు వైద్యశాలలో చికిత్స చేయించుకోవాల్సిన దురవస్థ ఏర్పడింది. ఆ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. గిద్దలూరు ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న విజయలక్ష్మి రోజువారి తన విధుల్లో భాగంగా మంగళవారం ఉదయం ఆసుపత్రికి విధుల్లోకి వచ్చారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఆమె లోబీపీకి గురై స్పృహతప్పి పడిపోయారు. గమనించిన తోటి సిబ్బంది, డాక్టర్లు ఆమెకు వైద్యం చేసేందుకు ప్రయత్నించారు. కానీ ఆస్పత్రిలో తగిన పరికరాలు, సిటీ స్కాన్ అందుబాటులో లేవు. దాంతో చేసేదేమీ లేక 108 వాహనం ద్వారా వెంటనే విజయలక్ష్మిని పట్టణంలోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ ఆమెకు వైద్య చికిత్సలు అందడంతో కోలుకున్నారు. అక్కడ వైద్యం జరిగిన కొన్ని గంటల తర్వాత ఆమె ఆరోగ్యం కుదుటపడటంతో పెను ప్రమాదం తప్పిందని తోటిసిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నర్సుకే అక్కడ వైద్యం అందక ప్రైవేటు ఆసుపత్రిని ఆశ్రయించి అక్కడ వైద్యం పొందాల్సి రావడం పట్ల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. పేరుకు వంద పడకల వైద్యశాల కాగా సరైన సౌకర్యాలు, వైద్యపరీక్ష మిషన్లు లేవు. వైద్య సిబ్బందికే సరైన చికిత్స అందకపోతే ఇక తమలాంటి వారి పరిస్థితి ఏమిటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు ఎంఎల్ఏ బొమ్మిడి నాయకర్

నరసాపురం :పలనాడు జ్యోతి: వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ బొమ్మిడి నాయకర్ అన్నారు. బుధవారం స్థానిక జనసేన కార్యాలయంలో నాయకర్ ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, డ్రెయిన్స్, నీటి సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ప్రస్తుతం దాళ్వా సీజన్ నేపథ్యంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

# వైభవంగా పెద్దింట్లమ్మ జాతర మహోత్సవాలు





అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 26: సఖినేటిపల్లి మండలం కేశవదాసు పాలెం గ్రామం మెండుపాలెం నందు వేంచేసియున్న శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవవాలు అత్యంత వైభవముగా నిర్వహించుట జరుగుచున్నది.బుధవారం సందర్భముగా సుమారు 15,000 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించి, మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యము కలగకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహిస్తూ ,క్యూలైన్స్ , మంచినీటి సదుపాయం మరియు చలువ పందిర్లు ఏర్పాటు చేసియున్నారు. పోలీసు శాఖ వారు ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ భక్తులకు త్వరిగతిన దర్శనం జరుగువిధముగా విశేష సేవలందించారు. ఈ సందర్భముగా భక్తుల సౌకర్యార్థము కేశవదాసుపాలెం యెనుమల బంగారురాజు ఉచితముగా వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటిని అందించినారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యము కలగకుండా నిర్వహించుటలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం , అంతర్వేది సిబ్బంది , డిప్యూటేషన్ సిబ్బంది మరియు సేవకులు పాల్గొనియున్నారు.

# ఎస్ఎంసీ సభ్యురాలు మంగమ్మకు ఆర్థిక చేయూత



శింగరాయకొండ :పలనాడు జ్యోతి: మండలం బింగినపల్లి గ్రామ ఎస్టి కాలనీ ఎంపీపీ స్కూల్ ఎస్ఎంసీ సభ్యురాలు కత్తి మంగమ్మ కు మధుమేహ వ్యాధి, నరాల బలహీనతతో కాలి వేలు కూడా తొలగించి, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆమెకు వైద్య సహాయ నిమిత్తము పాఠశాల ఉపాధ్యాయులు కేశవరపు జాలిరెడ్డి, బీసాబత్తిన శ్రీనివాసరావులు పాఠశాల తరుపున బుధవారం రూ 10,000/- (పది వేలు)లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఎస్ఎంసి సభ్యురాలు అయిన మంగమ్మ కుమార్తె మా పాఠశాలలో 2వ తరగతి చదువుతున్నది అని, ఆర్థిక స్తోమత తక్కువగా ఉండి, చిన్న వయసులోనే ఈ విధంగా అనారోగ్యానికి గురి కావడం చాలా బాధగా ఉందని దేవుని దీవెనలతో త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నామని జాలి రెడ్డి, బీసాబత్తిన చెప్పారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి వైస్ చైర్మన్ పొట్లూరి మాలాశ్రీ, సభ్యులు యాకసిరి వాణి, చేవూరి అల్లూరమ్మ, కత్తి పద్మావతి, యాకసిరి భవాని, పాదర్తి విజయలక్ష్మి, పాఠశాల ఆయా చేవూరి జ్యోతి, కుక్ ఏజెన్సీ పొట్లూరి వెంకమ్మ, చౌటూరి వెంకట లక్ష్మమ్మ, స్థానిక నాయకులు పొట్లూరి రమణయ్య, వార్డ్ మెంబర్ చేవూరు శ్రీను మరియు పాఠశాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 'అంగన్‌వాడీ'లో నాణ్యమైన విద్యను అందించాలి



శింగరాయకొండ: పలనాడు జ్యోతి:అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన విద్యను అందించాలని, అంగన్‌వాడీ కార్యకర్తలకు రెండో రోజు శిక్షణలో భాగంగా సూపర్‌వైజర్లు సూచించారు. మంగళవారం నాడు శింగరాయకొండ మండలం ఊళ్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో అంగన్‌వాడీ కార్యకర్తల శిక్షణ తరగతుల్లో నాణ్యమైన విద్య మొదటి నుంచి పిల్లలకు నేర్పిస్తే ఆ విద్యలో ఎంతో ఉపయోగాలు ఉంటాయని సూచించారు. మూడు రోజులపాటు ఈ శిక్షణా తరగతులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఎస్‌కె సైదాబీ, జ్యోతి, ఎన్‌కె రిజ్వానా తదితరులు పాల్గొన్నారు. కొండపి: పోషణ్‌బీ పడాయిబీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా పిల్లల ఆరోగ్య స్థితిపై అవగాహన కార్యక్రమం సిడిపివో మాధవీలత ఆధ్వర్యంలో కొండపి జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ శిక్షణను సూపర్‌వైజర్ విక్టోరియారాణి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. పొన్నలూరు: మండలంలోని ముండ్లమూరివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి అధ్యక్షతన పోషణ్‌బి-పడాయిబిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సున్నా నుంచి మూడు సంవత్సరాల పిల్లలలో వారి యొక్క అభివృద్ధి మైలురాయిని గమనించడానికి నవచేతన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవచేతన కార్యక్రమం అనేది పిల్లల అభివద్ధి మైలురాళ్లను గమనించి ప్రతినెల నిర్వహించే కార్యక్రమాలలో పిల్లల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లల గురించి తగిన శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుప్పకూలిన బిల్డింగ్ ఘటన పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య...



పల్నాడుజ్యోతి: భద్రాచలం ఘటనపై జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భద్రాచలం మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారుభద్రాచలంలో కుప్పకూలిన నిర్మాణం బిల్డింగ్ దగ్గర చేపడుతున్న సహాయ చర్యలపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు భద్రాచలం పట్టణములో నిర్మాణంలో ఉన్న భవనం కూలి పలువురు మృతి పట్ల పొదెం వీరయ్య తీవ్ర దిగ్బంతిని వ్యక్తం చేశారుజరిగిన ఘటనపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు శిధిలాలు కింద చిక్కుకున్న కార్మికులను వెంటనే కాపాడేందుకు తక్షణ చర్యలుతీసుకోవాలనిమెరుగైన వైద్య సహాయం అందించాలని వారు అధికారులను ఆదేశించారు దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలంలో ఇలాంటి ఘటనలు జరగటం దురదృష్టకరమని చనిపోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు పరిస్థితి పూర్తిగా పర్యవేక్షించాలని అధికారులనుఆదేశించారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు

# యూటీఎఫ్ మాజీ మండల అధ్యక్షులు "యుపి" మృతి

ఆలమూరు (కోనసీమ) :పలనాడు జ్యోతి: యుటిఎఫ్ మాజీ మండల అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు, సీనియర్ నేత వుండమట్ల పట్టాభిరామయ్య మండలంలోని నర్సిపూడిలో తన సొంత నివాసంలో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 20 (గురువారం సాయంత్రం) మృతి చెందారు. ఈ మేరకు బుధవారం యుటిఎఫ్ ఆలమూరు మండల శాఖకు సమాచారం తెలియడంతో ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. దీనిపై యుటిఎఫ్ నేతలు వైవివి రమణ, అద్దరి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఈయనను అందరూ "యుపి" అని గౌరవంగా పిలిచే వారమన్నారు. అలాగే మరొక నేత ఎంపీ ఉండేవారని, ఆయన పేరు మునినూరి పట్టాభి అన్నారు.

# ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయండి

## లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు నివేదిక సమర్పించిన ఎంపీ మహేష్ కుమార్



ఏలూరు మార్చి 26: పలనాడు జ్యోతి: ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి కీలకమైన రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు మంగళవారం అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదిక సమర్పించారు.భద్రాచలం – కోవ్వూరు బ్రాడ్ గేజ్ లైన్ (సత్తుపల్లి మార్గంగా) నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.గుడివాడ జంక్షన్ – నూజివీడు – మధిర కొత్త రైల్వే లైన్ (నూజివీడు పట్టణం, విస్సన్నపేట మార్గంగా) నిర్మాణంచేయాలని కోరారు నూజివీడు రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధుల విడుదల ముఖ్యంగా ప్రయాణీకుల నిరీక్షణ గదులు, మండపాలు, మరుగుదొడ్లు, ఎత్తు లిఫ్టులు, కూర్చునే బెంచీలు మరియు 24 గంటల టికెటింగ్ కౌంటర్ ఏర్పాటుచేయాలన్నారు. ఏలూరుకు పట్టణంలో ప్రస్తుతం ఉన్న గేట్లు కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నందున ఎన్.హెచ్–16 పై రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణంచేపట్టాలన్నారులి ప్రధాన రైల్వే స్టేషన్లలో కోవిడ్ సమయంలో ఉన్న రైళ్ల హాల్ట్‌లను పునరుద్ధరించడం, ముఖ్యంగా పల్లేవాడ హాల్ట్, నూజివీడు స్టేషన్‌లకు మరింత ఎక్కువ స్టాప్‌లను కేటాయించాలని ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

అమృత్ భారత్ స్టేషన్ ప్రాజెక్ట్ కింద ఆంధ్రప్రదేశ్‌లో 73 రైల్వే స్టేషన్లు అభివృద్ధికి ఎంపిక చేసి, వీటి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలనిఅన్నారు. అలాగే రైల్వే వ్యవస్థ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, ఏలూరు వ్యవసాయ కేంద్రంగా ఉన్నందున రవాణా సౌకర్యాలు మెరుగుపడితే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో త్వరగా మార్కెట్‌కు తరలించి గిట్టుబాటు ధర పొందడానికి వీలుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

నేషనల్ రైల్ ప్లాన్’ కింద 2030 నాటికి భారత రైల్వేలను ‘భవిష్యత్ సిద్ధంగా’ ఉంచే లక్ష్యంతో చేపట్టిన సంస్కరణలు దేశానికి మెరుగైన కనెక్టివిటీని అందించడంతో పాటు ఆర్థిక వృద్ధి, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.

దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు అత్యంత కీలకమైన పరిణామం అని, రాష్ట్రంలోని పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు మరింత ఉపకరిస్తుందని, ముఖ్యంగా వాల్తేరు డివిజన్‌ను కొత్త జోన్‌లో భాగంగా కొనసాగించాలని తీసుకున్న నిర్ణయం రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చడంలో సహాయపడుతుందని, గత పది సంవత్సరాలుగా ప్రజలు ఎంతగానో ఎదురుచూసిన ఈ డిమాండ్ నెరవేర్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నం సహకారం చేసినందుకు ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

మరొక ముఖ్యమైన ప్రాజెక్ట్ అమరావతి రైల్వే లైన్ మంజూరు చేయడం వల్ల రాష్ట్ర రాజధాని అమరావతిని దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాలు, సముద్ర తీర ప్రాంతాలతో అనుసంధానిస్తుందని, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు, పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడుతుందని ఎంపీ మహేష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.భారతదేశ ఆర్థిక వ్యవస్థకు రైల్వే వ్యవస్థ వెన్నెముకవంటిదని, దేశ వ్యాప్తంగా సరుకులు ప్రయాణికులను సమర్థవంతంగా తరలించే కీలక వ్యవస్థగా ఉన్న రైల్వే ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు విస్తృత చర్యలు చేపట్టడాన్ని తాను స్వాగతిస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌లో భారతీయ రైల్వేలకు రూ. 2,55,445 కోట్లు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని, రైల్వే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే కేంద్ర ప్రభుత్వం నిబద్ధతకు అద్దం పడుతుందని ఎంపీ మహేష్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యా యత్నంపై విచారణ జరపాలి

## లైంగికంగా వేధించిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

## 72గంటల తర్వాత ఈ ఘటన వెలుగులోకి రావడం శోచనీయం










రాజమహేంద్రవరం జిల్లా: 26: పలనాడు జ్యోతి: ఇలాంటి ఘటనల పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కూటమి ప్రభుత్వంలోమహిళలకు రక్షణ కరువైంది న్యాయం జరిగే వరకు బాధిత యువతికి అండగా ఉంటాం మాజీ ఎంపీ భరత్ ఒక ఫార్మసీ కాలేజీలో చదువుతూ నగరంలోని ఒక హాస్పిటల్లో ఇంటర్న్‌న్ షిప్పు చేస్తున్న విద్యార్థిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేసారు. లైంగిక వేధింపులకు పాల్పడిన డాక్టర్ పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రాసన్నగూడెంకి చెందిన ఒక విద్యార్థిని వికాస్ ఫార్మసీ కాలేజీలో బి ఫార్మసీ చదువుతూ, చివరి సంవత్సరం కావడంతో స్థానిక ప్రయివేటు హాస్పిటల్ లో ఇంటర్న్ షిప్ చేస్తోంది ఇదే హాస్పిటల్లో పిఆర్‌ఓగా ఉన్న డాక్టర్ దీపక్ ఈ అమ్మాయిని గత కొంతకాలంగా లైంగికంగా వేధిస్తున్నట్టు, హాస్పిటల్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లడంతోరెండుసార్లు ఆమెను డా దీపక్ కొట్టినట్లు, దాంతో తీవ్ర మనస్తాపం చెంది ఆదివారం రాత్రి నియో వెక్ 10 అనే ఇంజక్షన్ను ఎక్కించుకొని ఆసుపత్రిలోనే ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు సదరు విద్యార్థిని సూసైడ్ లెటర్ రాసింది. ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాంతో విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు మంగళవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కి వెళ్లే జంక్షన్ దగ్గర ధర్నా నిర్వహించారు. వుయ్ వాంట్ జస్టీస్ అంటూ నినాదాలతో మానవహారం నిర్వహించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ భరత్ ఆందోళన చేస్తున్న ప్రాంతానికి చేరుకోవడంతో విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు రోదిస్తూ విషయం ఆయన దృష్టికి తెచ్చారు. సూసైడ్ లెటర్ గా చెప్పబడే డైరీలో కాగితాల జిరాక్స్ కాపీలను చూపించారు. ఈసందర్భంగా భరత్ మీడియాతో మాట్లాడుతూ 72గంటల తర్వాత ఈ ఘటన వెలుగులోకి రావడం శోచనీయం, బాధాకరం అని అన్నారు. ఇలాంటి ఘటనల విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై జరిగే అకృత్యాలకు అంతులేకుండా పోతోందని భరత్ అన్నారు. మూడు రోజులక్రితం యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే , ఈ ఘటన వెలుగులోకి రాలేదంటే ఏమనాలని ఆయన ప్రశ్నించారు. తల్లిదండ్రులు, విద్యార్థులు రెండు గంటలకు పైగా ధర్నా చేస్తున్నపుడు కూడా ప్రభుత్వ స్పందన ఏమాత్రం కనిపించకపోవడం వింతగా ఉందని ఆయన వాపోయారు. జగనన్న ప్రభుత్వం తెచ్చిన దిశ యాప్ ఉన్నపుడు మహిళలకు ఎంతో రక్షణ ఉండేదని, తప్పు చేయడానికి భయపడేవారని భరత్ అన్నారు. మరోపక్క నిందితుడిపై హాస్పిటల్ యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పాలని మాజీ ఎంపీ భరత్ పేర్కొన్నారు. లైంగికంగా వేధించిన విషయాన్ని కూడా ఇందులో బాధితురాలు ప్రస్తావించడాన్ని భరత్ గుర్తుచేస్తూ, వేధింపులకు పాల్పడిన డాక్టర్ ని అరెస్టు చేసి, సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత యువతికి పూర్తిగా అండగా ఉంటామని, ఆమె తల్లిదండ్రులకు , విద్యార్థులకు చెబుతున్నామన్నారు. ఎలాంటి రాజకీయ వత్తిడికి అవకాశం లేకుండా యువతికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై హెల్త్ బులిటెన్ కూడా ఇప్పించే కార్యక్రమాన్ని కూడా చేస్తామని అన్నారు.

# పోలవరం నియోజకవర్గం శాసన సభ్యులపై తప్పుడు ప్రచారం ఖండిస్తున్న కూటమి నాయకులు



ఏలూరు జిల్లా: 26: పలనాడు జ్యోతి:మార్చి26 పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులపై గత 5 రోజుల క్రితం తాటకులగూడెం గ్రామంలో జరిగిన గంధం బోస్ అనే వ్యక్తి హత్య కి కూటమి నేతలపై వైసిపి శ్రేణులు చేసిన ఆరోపణలు ఖండించిన నేతలు.పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శాసన చట్టసభలలో పోలవరం నియోజకవర్గం సమస్యలపై గొంతెత్తుతూ తనదైన శైలిలో నియోజకవర్గాన్ని సంక్షేమం అభివృద్ధి మార్గాలలో తీసుకువెళ్తూ జన ఆదరణ పొందుతూ ఉన్నటువంటి డైనమిక్ లీడర్ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మీద వైఎస్ఆర్సిపి నాయకులు వారి సాక్షి మీడియా చేస్తున్నటువంటి అసత్య ప్రచారాలను ఖండిస్తూ నేడు కూటమినేతలు సమావేశం అయ్యి ఖండించడం జరిగింది.కూటమి నేతలపై చేసిన ఆరోపణలు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల జనసేన పార్టీ ప్రెసిడెంట్లు టి.నర్సాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడప నాగరాజు టిడిపి మండల ప్రెసిడెంట్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఉపాధిఅవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే రోషన్




ఏలూరు జిల్లా మార్చి26: పలనాడు జ్యోతి: 'ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం అవగాహన కార్యక్రమాన్ని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఫైనాన్షియల్ డిస్ప్లేన్ లేకపోవడం వల్ల యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని, కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకాన్ని రూపొందించడం జరిగిందని, చింతలపూడి నియోజకవర్గం లోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమ కోఆర్డినేటర్లు అధికారులు, బ్యాంక్ మేనేజర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురుగుమందు తాగి యువకుడి ఆత్మహత్య



ఏలూరు జిల్లా మార్చి 26 .పలనాడు జ్యోతి:టీ నర్సాపురం పంచాయితీ ముత్యాలంపేట గ్రామానికి చెందిన గుర్రం చెన్నారావు వయసు 33 మంగళవారం పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. బంధువుల వివరాల ప్రకారం గత కొంతకాలంగా చెన్నారావు మానసికంగా ఇబ్బంది పడుతున్నట్లుగా తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు కూడా ఉన్నట్లుగా సమాచారం .దీంతోఈరోజు ఉదయం పురుగుమందు తాగగా చింతలపూడి హాస్పిటల్ కు తీసుకెళ్లామని, ఏలూరు తీసుకెళ్లవలసిందిగా డాక్టర్ తెలపగా, అక్కడికి తీసుకెళ్లామని తెలిపారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి వద్ద చెన్నారావు చనిపోయాడని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జయ బాబు తెలిపారు.

# రాజమహేంద్రవరం ప్రజలకు ముఖ్య గమనిక



రాజమహేంద్రవరం జిల్లా: 26: పలనాడు జ్యోతి: మార్చి 25, రాజమహేంద్రవరం ఆర్డీవో కార్యాలయంలో ఈనెల 29న ఉదయం10:30 గంటలకు జప్తు చేయబడిన వాహనాలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా రవాణా అధికారి సురేష్ మంగళవారం ప్రకటించారు ఆసక్తి గలవారు పాఠశాలలో వాహనాలను తనిఖీ చేసుకొని రూ.2000 ధర చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు వేలంపాటలో చెల్లించిన డిపాజిట్ సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లిస్తామని తెలిపారు

# పాస్టర్ ప్రవీణ్ మరణంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి



రాజమహేంద్రవరం జిల్లా: 26: పలనాడు జ్యోతి:, పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మరణంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నందున పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి వాస్తవాలేమిటో నిగ్గుతేల్చాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ కోరారు. పాస్టర్ మరణం ప్రమాదమని కొందరు, అనుమాస్పదంగా ఉందని మరికొందరు పేర్కొంటున్న నేపథ్యంలో వాస్తవాలేమిటో పోలీసులు సమగ్ర దర్యాప్తులో తేల్చాలని ఆయన కోరారు. ప్రవీణ్ పగడాల భౌతిక కాయానికి పోస్ట్ మార్టం కోసం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరకు తీసుకు రావడంతో పెద్దఎత్తున జనం అక్కడికి చేరుకున్నారు. మంగళవారం సాయంత్రం భరత్ అక్కడకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ తనకు ప్రాణహాని ఉందని వారం రోజుల క్రితం సోషల్ మీడియాలో పాస్టర్ ప్రవీణ్ ఒక పోస్టు పెట్టారని ఇక్కడవాళ్ళు చెబుతున్నారని ఆయన అన్నారు. ఒక మంచి పాస్టర్ అని అందరూ చెబుతున్నారని అందుకే ఇంతమంది క్రైస్తవ లోకం ఇక్కడకు వచ్చి జరిగిన అన్యాయం గురించి ప్రశ్నిస్తున్నారని భరత్ పేర్కొన్నారు. అయితే ఏదీ పూర్తిగా తెలీకుండా ఒక నిర్ధారణకు రాలేమని, అందుకే పోలీసులు దర్యాప్తు చేసి ప్రమాదమా, అనుమానాస్పద మరణమా అనేది తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. పూర్తిస్థాయి దర్యాప్తు చేసి వాస్తవాలు, పూర్వాపరాలను వెలుగులోకి తేవాలని ఆయన డిమాండ్ చేసారు. నల్లజర్ల మండలంలోని ఒక గ్రామంలో డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రెండురోజుల క్రితం చెప్పుల దండ వేయడం శోచనీయమని భరత్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినతరువాత క్రైస్తవ లోకంపైనా, దళితులపైనా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే దీనివెనుక ఎవరున్నారు, ఎవరు చేయిస్తున్నారు అనేది ప్రజలు గమనించాలన్నారు. ప్రభుత్వం ఖచ్చితంగా ఇలాంటి ఘటనలపై బాధ్యత వహించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భరత్ డిమాండ్ చేసారు. పోలీసు డిపార్ట్ మెంట్ కూడా ఇలాంటి ఘటనలపై స్పందించి, తక్షణం తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరూ కూడా విద్వేషాలు రెచ్చగొట్టడం మంచి పద్ధతి కాదని, అన్ని మతాలకు గౌరవం ఇవ్వాలని, మతసామరస్యంతో ఉండాలని భరత్ స్పష్టంచేసారు

# చిన్నారుల్లో పఠనాసక్తి పెంచడానికి కథలు దోహదం చేస్తాయి



ఆలమూరు :26: పలనాడు జ్యోతి: చిన్నారుల్లో నైతిక విలువలు, పఠనాసక్తి పెంపొందించడానికి కథలు ఎంతగానో దోహదం చేస్తాయని పలువురు వ్యాఖ్యానించారు. బాల మందిరం, గోదావరి బాలోత్సవం నేతృత్వంలో జరిగిన బాలల కథల పోటీల్లో విజేతలుగా నిలిచిన 80 ఉత్తమ కథలతో కూడిన గోదావరి బాలల కథలు పుస్తకాన్ని మంగళవారం మండలంలోని చింతలూరు శ్రీనూకాంబికా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆర్డీవో పి.శ్రీకర్, ఎంపీడీవో ఐ.రాజు, తహసీల్దార్ కె.జె.ప్రకాష్ బాబు, ఎంఈఓ భమిడిపాటి అప్పాజీ, ఎస్సై ఏం.అశోక్ తదితరల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. చిన్నారుల కోసం చిన్నారులే రాసిన కథలు పుస్తకంగా రావడం అభినందనీయమన్నారు. చిన్నారుల్లో రచనాసక్తిని ప్రోత్సహించడానికి బాల మందిరం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వారంతా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బాల మందిరం వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ శ్రీ, ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ పి.పద్మ, మండపేట ఫైర్ ఇన్స్పెక్టర్ ఏ.హనుమంతరావు, నేతలు వైట్ల శేషుబాబు, గన్ని చిన్నబ్బు, ఉపాధ్యాయులు వుడతా వెంకటేశ్వరరావు, వాసా దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# సంపాదకీయం

## జవాబుదారీతనం కావాలి

ఢిల్లీ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో కాలిన నోట్ల కట్టల ఉదంతం అవినీతిని మరోసారి చర్చనీయాంశం చేసింది. ఈ అంశం పార్లమెంట్‌నూ కుదిపేసింది. ఆయన నివాసంలో భారీ మొత్తంలో కాలిన కరెన్సీ కట్టల ఉదంతం వెలుగుచూసినప్పటి నుంచీ సుప్రీంకోర్టు చూపిన చొరవ, పారదర్శకంగా వ్యవహరిస్తూ త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడం మంచిదే. కేంద్రంలో మోడీ నేతృత్వంలో ప్రభుత్వం వచ్చినప్పటి నుంచీ రాజ్యాంగంలోని అన్ని వ్యవస్థలనూ నీరుగార్చేందుకు, పరివార్ చెప్పుచేతల్లో పెట్టుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు బహిరంగ రహస్యమే. అందుకోసం ప్రలోభపెట్టడం, పదవీ విరమణ తరువాత కీలక పదవుల్లో నియమించడం తదితర అనేక టక్కుటమార విద్యలు ప్రదర్శించడంలో గత రికార్డులన్నింటినీ తిరగరాసింది. అందువల్లే అనేక వివాదాస్పద అంశాల్లో కేంద్ర ప్రభుత్వానికి, బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలకు అనుకూలంగా తీర్పులొచ్చాయనే విమర్శలూ ఉన్నాయి. ఈ ఉదంతంతో తనకూ, తన కుటుంబానికి ఎటువంటి సంబంధం లేదని, అప్రతిష్టపాలు చేసేందుకు చేసిన కుట్ర అని జస్టిస్ వర్మ చెబుతున్నారు. న్యాయమూర్తి లేని సమయంలో స్టోర్ రూమ్‌కు నిప్పుపెట్టి ఆయనను చిక్కుల్లో పడేసే కుట్ర అన్న దాంట్లో నిజమెంతున్నా, ఆ డబ్బు అక్కడికి ఎలా వచ్చింది? ఇందులో ఎవరెవరిది బాధ్యత అన్న అంశాలను తేల్చాలి. గతంలోనూ ఇలాంటి ఉదంతాలు బయటపడినప్పటికీ సిజెఐ, కొలీజియం స్పందించిన తీరు పారదర్శకంగానే ఉంది. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ప్రాథమిక నివేదిక తెప్పించుకోవడంతోపాటు న్యాయపరమైన విధులన్నింటినీ నిలిపివేయాలని కొలీజియం నిర్ణయించింది. ఆయనను అలహాబాద్ హైకోర్టుకు తిప్పి పంపాలన్న ఆదేశం వివాదాస్పదమవుతోంది. అవినీతి పరులను పంపించడానికి తమ హైకోర్టు డంపింగ్ యార్డు కాదంటూ అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ (ఎహెచ్‌సిబిఎ) చేసిన వ్యాఖ్య తీవ్రమైనది. న్యాయవ్యవస్థ ప్రజా విశ్వాసాన్ని తిరిగి పొందాలంటే ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మ ఇచ్చిన అన్ని తీర్పులనూ సమీక్షించాలని ఎహెచ్‌సిబిఎ చేస్తున్న డిమాండ్‌నూ పరిగణనలోకి తీసుకోవాలి. సిఎఎ వ్యతిరేక నిరసనలు, మీడియా స్వేచ్ఛపై పరిమితులు, ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లు, యుపిలో బిజెపి నేత అవినీతి తదితర అంశాల్లో నిష్పాక్షికంగా, న్యాయబద్ధంగా తీర్పులివ్వకుండా రాజకీయ ప్రభావంతో ప్రభుత్వ ఎజెండాకు అనుకూలంగా జస్టిస్ వర్మ తీర్పులిచ్చారనే విమర్శలున్నాయి. అయితే, ఇదే అదనుగా కేంద్రం, గోడీ మీడియా కొలీజియం వ్యవస్థను అప్రతిష్టపాలు చేసి, తాము అనుకున్న విధంగా నేషనల్ జ్యుడీషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్ (ఎన్‌జెఎసి) ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించే ప్రమాదముంది. ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకం నుంచి చీఫ్ జస్టిస్‌ను తప్పించి, తను అనుకున్న వారిని నియమించుకున్నట్టుగానే న్యాయ వ్యవస్థను చెప్పుచేతల్లోకి తీసుకునే దుర్మార్గమిది. మోడీ అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే ఇందుకు ప్రయత్నం జరగ్గా, దానిని కొట్టివేయడం ద్వారా సుప్రీంకోర్టు కొలీజియం వ్యవస్థను నిలబెట్టుకుంది. బిజెపి పెద్దలు, న్యాయశాఖ మంత్రులు, రాజ్యసభ ఛైర్మన్ ఇప్పటికీ పలు సందర్భాల్లో ప్రభుత్వం చెప్పుచేతల్లో ఉండేవిధంగా రూపొందించిన ఎన్‌జెఎసిని కీర్తిస్తుంటారు.

తమకు నచ్చనివారిని కొలిజియం సిఫార్సు చేస్తే ఆ నియామకాలకు మోకాలడ్డుతున్న తీరును ఇప్పటికే చూస్తున్నాం. ఇక ఎన్‌జెఎసి గాని వస్తే పారదర్శకతకు పాతర వేసే ప్రమాదమే అధికం. నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, జస్టిస్ వర్మను అభిశంసించాలని పార్లమెంటులో ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. రాజ్యానికి సంబంధించిన ప్రధాన అంశాలనూ, పరిధులనూ నిర్ణయించే గొప్ప అధికారం రాజ్యాంగం ద్వారా సంతరించుకున్న న్యాయ వ్యవస్థ పూర్తి జవాబుదారీతనంగా, పారదర్శకంగా ఉండాల్సిందే. రాజ్యాంగ సంరక్షకుడిగా, ప్రాథమిక హక్కుల రక్షకుడిగా న్యాయ వ్యవస్థ ఉండాలన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వ్యాఖ్యలు నిజమైనప్పుడే జ్యుడీషియరీపై ప్రజల్లో సడలుతున్న నమ్మకాన్ని పునరుద్ధరించడం సాధ్యమవుతుంది.

## సర్వేపల్లి మాజీ మంత్రి మరియు శాసనసభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు



కొడవలూరు (పలనాడు జ్యోతి) మార్చి 26 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలోని వేదయపాలెం లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సర్వేపల్లి మాజీ మంత్రివర్యులు మరియు శాసనసభ్యులు సోమిరెడ్డి. చంద్రమోహన్ రెడ్డి కి పుష్పగుచ్చం కొడవలూరు మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తువ్వార ప్రవీణ్ కుమార్ కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు

## కాకాని తో మర్యాదపూర్వకంగా మాజీ కావలి ఎమ్మెల్యే భేటీ



నెల్లూరు( పలనాడు జ్యోతి) మార్చి 26 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మంత్రి వర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి ని నెల్లూరులోని పార్టీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి రేపు అనగా 27.03.2025 గురువారం నాడు దగదర్తి మండల వైస్ ఎంపీపీ ఎన్నిక సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహాలపై కలిసి చర్చించిన కావలి నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు




## ఆమె తాళం...పెళ్లికే ప్రత్యేకం



పెళ్లంటే పందిళ్లు... సందళ్లు... తప్పెట్లు... తాళాలు. అంతేగా! కానీ తమిళనాడులోని పుదుకోటలో పెళ్లంటే..! ఓ పదేళ్ల బాలిక డోలుపై చేసే లయ విన్యాసం. సుతిమెత్తని వేళ్లతో శృతి తప్పని ఆమె 'గట్టి మేళం'. ఆ అమ్మాయే నిశాంతి. లాక్‌డౌన్‌లో మేనమామ ఇంటికి వెళ్లి డోలును ఓ పట్టు పట్టిన ఈ చిన్నారి... ఇప్పుడు వాయిద్య బృందంలో ప్రధాన ఆకర్షణ అయింది.

మొదట్లో తప్పెటపై శిక్షణ తీసుకున్నాను. వేళ్లనొప్పి భరించలేకపోయేదాన్ని. చేతులు, భుజాలు నొప్పి పుట్టేవి. డోలు వాయించేటప్పుడు వచ్చే ఒక లయబద్ధమైన శబ్ధం నాకెంతో ఇష్టం. అది విన్నప్పుడు నొప్పిని కూడా మరిచిపోతాను.

ఓ గ్రామంలో పెళ్లి. వేద పండితులు 'గట్టి మేళం..' అనగానే పెద్దగా డోలు, సన్నాయి మోగాయి. సాధారణంగా ఆ సమయంలో పెళ్లికి వచ్చినవారి దృష్టంతా మంటపం వైపు ఉంటుంది. కానీ ఆ గ్రామంలో అతిథుల కళ్లన్నీ మేళగాళ్ల వైపే మళ్లుతాయి. అక్కడే కాదు... ఆ పక్క ఊళ్లోనూ ఇదే తంతు. అందుకు ఒకే ఒక్క కారణం... నిశాంతి డోలు వాయిస్తుండడం. డోలుపై లయబద్ధంగా వేళ్లు కదిలిస్తూ, లీనమైపోతుంది ఆ బాలిక. అంత చిన్న వయసులో డోలు వాయించడమే పెద్ద విశేషం. అలాంటిది విద్వాంసులను సైతం ముగ్ధులను చేసేలా లయబద్ధంగా వాయించడం ఈ చిన్నారి గొప్పదనం.

'వాయిద్య' కుటుంబం... నిశాంతిది తమిళనాడులోని పుదుకోట. కరోనాతో కాలం స్తంభిస్తే... ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ డోలు సాధన మొదలుపెట్టింది. 5వ తరగతి చదువుతున్న నిశాంతి కుటుంబంలో డోలు, సన్నాయి వాయిద్యకారులున్నారు. ఆమె తండ్రి నారాయణన్ పుదుకోటలో చిన్నపాటి వ్యాపారం చేస్తుండగా, తాత కృష్ణన్ నాదస్వర విద్వాంసుడు. ఆమె మేనమామ నాగరాజన్ డోలు వాయిద్యకారుడు. అప్పుడప్పుడూ మేనమామ గ్రామమైన వారాపూర్‌కు వెళ్లే నిశాంతి.. ఆయన వద్ద డోలు వాయిద్యం గురించి తెలుసుకుంది. నిద్ర లేచింది మొదలు రోజంతా ఇంట్లో డోలు, సన్నాయి వాద్యాలు వినిపిస్తుండడంతో వాటిపై ఆమెకు ఇష్టం పెరిగింది.

అందరితో కలిసి శిక్షణ... నిశాంతి భరతనాట్యం నేర్చుకుంది. దీంతో రాగాలు, స్వరాలపై ఆమెకు కాస్త అవగాహన ఉంది. ఆమె మేనమామ వద్దకు చాలామంది పిల్లలు డోలు నేర్చుకోవడానికి వస్తుండేవారు. వారిని చూసి నిశాంతి కూడా ఉత్సాహంగా డోలు వాయించడం నేర్చుకోవడం మొదలుపెట్టింది. గత ఏడాది లాక్‌డౌన్ కారణంగా బడులు మూతపడడంతో మామ ఇంట్లోనే ఉండిపోయిన నిశాంతి... పూర్తి సమయాన్ని డోలు వాయిద్యానికే కేటాయించింది. ఆమె తాళం...పెళ్లికే ప్రత్యేకంరెండు కళ్లూ చాలవు... నిశాంతి డోలు వాయిస్తుంటే చూడ్డానికి రెండు కళ్లూ చాలవు. చూసేవారు తమను తాము మైమరిచిపోతారు. "నిశాంతి తనకు తానుగా డోలు నేర్చుకుంది. మేము డోలు వాయిస్తుంటే సాధారణంగానే అనిపిస్తుంది. అదే నిశాంతి వేళ్లు డోలుపై కదలాడుతేంటే ఎంతో ప్రత్యేకంగా కనిపిస్తాయి. ఆ నటరాజస్వామే వచ్చి నాట్యమాడుతుంటే... ఆయనను చూస్తూ మైమరిచిపోయి డోలు వాయించేస్తుందా! అన్న భావన కలుగుతుంది" అంటారు ఆమె మేనమామ నాగరాజన్.

సంగీత కచేరీలకూ... ప్రస్తుతం నిశాంతి పలు సంగీత కచేరీలలో కూడా తన ప్రతిభను చాటుతోంది. పుదుకోట అరియునాచ్చి ఆలయంలో 3 గంటలపాటు నిరంతరాయంగా ఆమె వాయించిన ఆదితాళం అందరినీ ఆశ్చర్యగొలిపింది. "మొదట్లో తప్పెటపై శిక్షణ తీసుకున్నాను. వేళ్లనొప్పి భరించలేకపోయేదాన్ని. చేతులు, భుజాలు నొప్పి పుట్టేవి. కానీ బాధపడలేదు. డోలును ఎత్తడం పెద్ద కష్టమైపోయేది. ఎవరో ఒకరు డోలును నా ఒళ్లో పెట్టేవారు. వేళ్లకు కప్పులు తగిలించుకుని డోలు వాయించేటప్పుడు ఒక లయబద్ధమైన శబ్ధం వస్తుంది. ఆ శబ్ధం నాకెంతో ఇష్టం. అది విన్నప్పుడు నొప్పిని కూడా మరిచిపోతాను" అని ఎంతో హుషారుగా చెబుతుంది నిశాంతి. ప్రముఖ డోలు విద్వాంసులు హరిద్వారమంగళం ఏకే పళని, మన్నార్గుడి ఎంఆర్ వాసుదేవన్‌ల మాదిరిగా తనూ పేరు తెచ్చుకోవాలని మరింత శ్రమిస్తోంది ఈ చిన్నారి.





## ప్రసాదం పులిహోర



కావలసిన పదార్థాలు: ఉడికించి చల్లార్చిన పొడి అన్నం – రెండు కప్పులు, నూనె – 2 టేబుల్ స్పూన్లు, ఆవాలు, మినపప్పు, శనగపప్పు – ఒక్కో టీ స్పూను చొప్పున, వేగించిన వేరుశనగలు – గుప్పెడు, ఎండుమిర్చి – 2, చీరిన పచ్చిమిర్చి – 2, పసుపు – ఒక టీ స్పూను, కరివేపాకు – 4 రెబ్బలు, ఉప్పు – రుచికి సరిపడా, బెల్లం – ఒక టీ స్పూను, చింతపండు గుజ్జు నీరు – ఒక కప్పు. పొడికోసం : ఆవాలు, మినపప్పు, శనగపప్పు, జీలకర్ర, మెంతులు, నువ్వులు – ఒక్కో టీ స్పూను చొప్పున, ఎండుమిర్చి – 2.

తయారుచేసే విధానం: కడాయిలో నూనె వేసి ఆవాలు, మినపప్పు, శనగపప్పు, పల్లీలు, ఎండుమిర్చి, కరివేపాకు ఒకటి తర్వాత ఒకటి వేగించి చింతపండు నీరుపోయాలి. ఇప్పుడు పసుపు, ఉప్పు, బెల్లం వేసి మరిగించాలి. నూనె పైకి తేలిన తర్వాత వేగించి చేసుకున్న దినుసుల పొడి కలిపి రెండు నిమిషాలు మరిగించాలి. ఇప్పుడు అన్నం వేసి బాగా కలిపి పైనుంచి రుచికోసం కొద్దిగా ఉప్పు చల్లి దించేసి సర్వ్ చేయాలి.


## పాలకూర పలావ్

పాలకూర పలావ్‌కావలసినవి: పాలకూర – 300 గ్రా, రైస్ – కప్పు, ఉప్పు – తగినంత, చిన్న టొమాటో – 1, పల్లీలు – అరకప్పు (పొడి చేసుకోవాలి), నూనె – సరిపడా, పసుపు – చిటికెడు, నీళ్లు – సరిపడా.

తయారీ: ముందుగా పాలకూర ఆకులను కడిగి, ముక్కలుగా తరిగి దోరగా వేగించి పెట్టుకోవాలి. చల్లారాక మిక్సీలో వేసి, టొమాటోతో కలిపి మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. తరువాత అన్నం వండి, కడాయిలోకి తీసుకోవాలి. అందులో పాలకూర, టొమాటో పేస్టు, ఉప్పు వేసి పొయ్యి మీద ఉడికిస్తూ బాగా కలపాలి. అంతే పాలకూర పలావ్ రెడీ. పల్లీపొడి, కూర లేదా రైతాతో తింటే రుచిగా ఉంటుంది.




## ఉజ్జయి ప్రాణాయామం



ప్రాణాయామం ప్రాణాధారమైన ఆక్సిజన్ సరఫరా సవ్యంగా జరగడానికి తోడ్పడుతుంది. క్రమం తప్పక ఉజ్జయి ప్రాణాయామాన్ని సాధన చేస్తే, శ్వాస నెమ్మదించి, నాడీ శుద్ధి జరిగి రోగనిరోధకశక్తి పెరుగుతుంది.

ఉజ్జయి అంటే?'ఉజ్' అంటే పైకి కదలడం, 'జయి' అంటే విజయం. ఉజ్జయి అంటే స్థూలంగా విజయవంతం అని అర్థం. ఉజ్జయి ప్రాణాయామం అంటే, విజయవంతమైన శ్వాస అని అర్థం. ఈ ప్రాణాయామం ద్వారా ఊపిరితిత్తులు పూర్తిగా, అన్ని దిక్కులకూ విప్పారతాయి. ఛాతీ పైకి లేచి, విస్తరిస్తుంది.

ఓషన్ బ్రీత్‌ఉజ్జయి ప్రాణాయామం ఊపిరితిత్తుల్లోకి చేరుకోడానికంటే ముందే గాలిని వెచ్చబరుస్తుంది. ఫలితంగా శరీరంలో వేడి జనించి, టాక్సిన్లు విసర్జితమవుతాయి. శ్వాస పీల్చుకోవడం, వదలడం నాశికా రంధ్రాల ద్వారానే జరుగుతుంది. గాలిని నేరుగా గొంతు లోపలికి పీల్చుకోవడం మూలంగా, ఆ ప్రదేశంలోని కండరాలు కుంచించుకుని హిస్స్ మనే శబ్దం వెలువడుతుంది. ఆ శబ్దం సముద్రపు హోరును తలపించేలా ఉంటుంది కాబట్టి ఈ శ్వాసను ఓషన్ బ్రీత్ అని కూడా అంటారు. ఇలా గొంతులో గాలి ప్రవహించే మార్గం ఇరుకుగా మారేకొద్దీ, గాలి ప్రవాహ వేగం పెరుగుతుంది. అయితే గొంతు నుంచి వెలువడే శబ్దం సాధన చేసే వ్యక్తికి మాత్రమే వినిపించేలా తక్కువ శబ్దాన్ని వెలువరించాలి. అంతకంటే పెద్ద శబ్దం వస్తుందంటే, స్వరపేటికలు ఒత్తిడికి లోనవుతున్నాయని అర్థం చేసుకోవాలి. నాశికా రంధ్రాల గుండా గాలి, లోపలికి, బయటకు ప్రవహించాలి. పెదవులను మూసి ఉంచాలి. శ్వాస దీర్ఘంగా, సూక్ష్మంగా, ఊపిరితిత్తుల్లోని ప్రతి కణానికీ ఆక్సిజన్ సోకేలా సాగాలి. గాలిని లోపలికి పీల్చుకున్నప్పుడు, ఊపిరితిత్తులు నడుము రెండు పక్కలకూ, వెన్ను వైపుకూ, రెండు కాలర్ బోన్స్ వైపుకూ విస్తరిస్తాయి. ఫలితంగా అంతర్గత అవయవాలు మర్దనకు గురవుతాయి. సరిపడా ప్రాణాధారమైన ఆక్సిజన్ శరీరంలోకి చేరుకుంటుంది. ఉజ్జయి ప్రాణాయామం రోజుకు ఒకసారి 10 నుంచి 12 నిమిషాల పాటు సాధన చేయడం వల్ల ఫలితం ఉంటుంది. అయితే ప్రారంభంలో సాధన కష్టంగా అనిపించినా, క్రమేపీ తేలికవుతుంది.

ఆరోగ్య ప్రయోజనాలుశ్వాస వేగం నెమ్మదిస్తుంది కాబట్టి, ఉజ్జయి ప్రాణాయామంతో ఆయుష్షు పెరుగుతుంది. ఈ ప్రాణాయామంతో పొందే ఆరోగ్య ప్రయోజనాలు మరెన్నో ఉన్నాయి. శరీరంలో శక్తి మార్గాలైన నాడులు శుద్ధి అవుతాయి మానసిక ఏకాగ్రత, ఆలోచనల్లో స్పష్టత వస్తుంది జ్ఞాపకశక్తి పెరుగుతుంది చర్మపు ఆరోగ్యం మెరుగవుతుంది నాడీ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది కంటి నిండా నిద్ర పడుతుంది స్వాంతన చేకూరడంతో పాటు మనసు, శరీరం ఉపశమనం చెందుతాయి. సైనస్ ఒత్తిడి తొలుగుతుంది. తలనొప్పులు తగ్గుతాయి. జీర్ణ, నాడీ వ్యవస్థలు బలపడతాయి.

జాగ్రత్తలు గుండె జబ్బులు, అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఈ ప్రాణాయామంలో బంధ, శ్వాస నిలిపి ఉంచడం లాంటివి కలిపి సాధన చేయకూడదు. తల తిరిగితే, సాధనను ఆవి, మామూలుగా గాలి పీల్చుకోవాలి. ప్రాణాయామం చేస్తున్నప్పుడు గొంతును బిగపట్టకూడదు. పీల్చుకునే గాలి మోతాదును ఎటువంటి పరిస్థితుల్లోనూ బలవంతంగా అవసరానికి మించి పెంచకూడదు. శ్వాస స్థిరంగా, నెమ్మదిగా, లయబద్ధంగా సాగాలి.

## మధుమేహం అదుపు ఇలా



మధుమేహ నివారణలో భాగంగా ప్రకృతిసిద్ధంగా లభించే మూలికలు, ఔషధ మొక్కలను ఆహారంగా తీసుకోవడం ద్వారా కూడా మధుమేహాన్ని నివారించుకోవచ్చు. యాపిల్ సిడార్ వెనిగర్: దీన్లో ఉండే అసిటిక్ యాసిడ్ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పరగడుపున రెండు చెంచాల యాపిల్ సిడార్ వెనిగర్ తీసుకుంటే ఉదయం వేళ ఫాస్టింగ్ షుగర్స్ అదుపులోకి వస్తాయి. ఆహారంతో పాటు రెండు చెంచాల యాపిల్ సిడార్ వెనిగర్ తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయులు పెరిగే వేగం తగ్గుతుంది.


బార్లీ: బార్లీలో అత్యధిక మాంసకృత్తులు, పీచు ఉంటాయి. నీళ్లలో ఉప్పు కలిపి 15 నిమిషాలు ఉడికించి తీసుకోవచ్చు.

కలబంద: కలబంద కాండంలో ఉండే గుజ్జు లాక్సేటివ్‌గా పని చేస్తుంది. కాబట్టి రసం చేసుకుని లేదా గుజ్జు రూపంలో కలబందను తీసుకోవడం ద్వారా కూడా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు.

మెంతులు: రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయితోపాటు చక్కెర స్థాయినీ తగ్గించే ఈ వంటదినుసును వాడడం అవసరం.




## హృదయం చెప్పేది విందాం..



ఇది సాంకేతిక యుగం. సాంకేతిక పరిజ్ఞాన వికాసం వల్ల మన సమస్యలన్నీ తొలగిపోతాయనీ, ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయనీ అందరూ అనుకుంటారు. కానీ నిజానికి సమస్య ఏమిటంటే... ఒకానొకప్పుడు... అంటే కొన్నేళ్ళ కిందట... ఎవరికైనా ఉత్తరం రాయాలనుకుంటే... ఒకసారి రాసి, చదువుకొని, అందులో మార్పు చేర్పులు అవసరమనిపిస్తే చేసి, ఆ తరువాత పోస్ట్ చేసేవారు. ఆ ఉత్తరం అవతలి వ్యక్తికి చేరడానికి వారమో, పది రోజులో పట్టేది. విదేశాల్లో ఉన్నవారికి కూడా ఉత్తరాలు రాసి, ప్రత్యుత్తరం కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురు చూసేవారు. అది వచ్చాక ఇంట్లో అందరూ కలిసి చదువుకొనేవారు. దాని గురించి మాట్లాడుకొనేవారు. ఇప్పుడు... ఉత్తరం రాయగానే... తక్షణమే చేరుకోవడానికి అన్ని ఉపాయాలనూ మనం కనుక్కున్నాం. కానీ ఉత్తరంలో ఏం రాయాలో... అది మాత్రం నేర్చుకోలేదు. ప్రేమ అంటే ఏమిటో, గౌరవం అంటే ఏమిటో, సభ్యత, సంస్కారం అంటే ఏమిటో మరచిపోతున్నాం. వాటి విలువలు క్రమేపీ కనుమరుగవుతున్నాయి. ప్రస్తుతం ఉత్తరం రాసి, ఆ పక్కన ఉన్న బటన్ క్లిక్ చెయ్యగానే... సెకెన్ల వ్యవధిలో అది చేరిపోతోంది. కానీ అందులో మనం రాస్తున్నదేమిటి?

ప్రేమ, ఆదరణ, అభిమానం, గౌరవం, పక్కవారిని అర్థం చేసుకోవడం, మరొకరి గురించి మంచిగా ఆలోచించడం... ఇవన్నీ మనిషి హృదయంలో జనిస్తాయి. కనుక, మనిషి తనను తాను తెలుసుకోకపోతే, తన హృదయం చెప్పేది వినకపోతే... అతని పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో మాటల్లో చెప్పలేం. ఎందుకంటే... పూర్వం ఉత్తరం రాయాలనుకున్నప్పుడు, కూర్చొని, కాసేపు ఆలోచించి, ఆ తరువాతే రాసేవారు. కానీ ఇప్పుడు... ఏమాత్రం ఆలోచించకుండా రాయడం, పంపడం... రెండు క్షణాల్లో జరిగిపోతున్నాయి. అనరాని మాటలను, నొప్పించే విషయాలను కూడా ఒక్కోసారి పంపించి, ఆ తరువాత బాధపడుతూ ఉంటారు. దీనివల్ల గొడవలు, మనస్ఫర్థలు తలెత్తుతున్నాయి. నేటి ప్రపంచంలో మానవుడు ఎంతో పురోగతి సాధించినా శాంతి మాత్రం చేకూరలేదంటే... ఇదంతా దేని కోసం? శాంతికి మనం ఏం విలువ ఇస్తున్నట్టు? ప్రతి ఒక్కరూ తమ స్వప్రయోజనాలకే కాకుండా, తమ చుట్టూ ఉన్నవారందరి ప్రయోజనాలకూ తోడ్పడే విధంగా సాంకేతికతను ఉపయోగించడం సాధ్యపడుతుందా? నేటి యువతరాన్ని పీడిస్తున్న ఒక పెద్ద సమస్య... నిరాశ. దీనివల్లనే ఎంతోమంది యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అన్యాయాలకూ, అక్రమాలకూ ఒడిగడుతున్నారు. అలాంటి వాళ్ళందరూ శాంతి వైపు ప్రయాణం చెయ్యాలంటే ఎలా సాధ్యమవుతుంది? దీనికంతటికీ కారణం సమాజం వారిపై మోపుతున్న భారం. సోషల్ నెట్వర్కింగ్‌లో... ఇ-మెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్... వీటిలో యువత మునిగి తేలుతున్నారు. తన హృదయం తనకు ఏం చేయమని చెబుతుందో... దాని మీద దృష్టి పెట్టడానికి ఒక్క క్షణమైనా తీరిక లేకుండా ఉన్నారు. కానీ మనిషి తన జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోనంత వరకూ, తన హృదయం పిలుపును ఆలకించనంత వరకూ నిరాశ వేధిస్తూనే ఉంటుంది. పిల్లల మీద ఇంత భారం ఒకప్పుడు ఉండేది కాదు. అప్పట్లో వాళ్ళు తమ చుట్టూ ఉన్నవారితో స్నేహం చేసేవారు. కానీ ఇప్పుడు ఇతర దేశాల వాళ్ళు కూడా స్నేహితులు అవుతున్నారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
గురువారం.27.03.2025

# ప్రాథమిక పాఠశాలలు మెడపై 117 జీఓ కత్తి

విజయనగరం :పలనాడు జ్యోతి: 117 జీఓ రద్దు చేస్తామని పేరుతో ప్రాథమిక పాఠశాలలను కుదించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా,గత వైసిపి ప్రభుత్వం నిర్ణయానికి,కూటమి ప్రభుత్వం నిర్ణయానికి తేడా లేకుండా అదే విధానం కొనసాగిస్తూ ప్రాథమిక పాఠశాలలను కుదించే ప్రయత్నం జరుగుతుందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైసిపి ప్రభుత్వ హయాంలో అనుసరించిన విద్యా విధానానికి బదులుగా ప్రజలకు మేలు చేసే విధానం అమలు చేస్తామని చెప్పిన టిడిపి ప్రభుత్వం ఆచరణలో తేడా లేకుండా వ్యవహరిస్తోంది. ప్రభుత్వ రంగంలో ఉన్న ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే దిశగా ప్రయత్నాలు చేస్తోంది. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలకు ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ వ్యవహారం ఉంది. జీవో 117ను రద్దు చేస్తామని చెప్పి అంతకంటే దారుణమైన రీతిలో ప్రాథమిక విద్యను చిన్నాభిన్నం చేసే చర్యలను చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో జీవో 117లో భాగంగా 1 నుంచి 5వ తరగతి వరకు ఉండే ప్రాథమిక పాఠశాల నుంచి 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం జరిగింది. అంటే 3 నుంచి పదోతరగతి వరకు ఉన్నత పాఠశాలలోనే చదువుకునేలా వైసిపి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తాజా విధానం వల్ల విజయనగరం జిల్లా లో సుమారు 235 కి పైగా( ఇంకా కసరత్తు జరుగుతుంది) యుపి పాఠశాలల ఎత్తివేసేందుకు అవకాశం ఉన్నట్లు అనిపిస్తుంది . ఈ విధానాన్ని ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించినా, ఎలాగైన అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుంది. తాజా విధానం వల్ల విజయనగరం జిల్లాలోని సుమారు 235 కి పైగా యుపి పాఠశాలల ఎత్తివేసేందుకు అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. దీని వల్ల ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం,.ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలకు, మోడల్ ప్రాథమిక పాఠశాల లకు సర్దుబాటు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం జిల్లాలో 1 నుంచి 5 వరకు నడిచే ప్రాథమిక పాఠశాలలు 1718 ఉన్నాయి. వీటిని విచ్ఛిన్నం చేయడం ద్వారా సుమారు 235 పైగా ఫౌండేషన్ పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి. సుమారు 1482 మోడల్ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి. ప్రాథమిక విద్యను ముక్కలు చేయడం ద్వారా పేదలకు విద్యను దూరం చేయడమేనని ఉపాధ్యాయ సంఘాలు భావిస్తున్నాయి. ప్రస్తుత విధానం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే పరిణామాల పట్ల ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎత్తివేతకు దారి తీసింది. జిఓ 117 గురించి టిడిపి కూటమి పార్టీలు విస్తృతంగా ప్రచారం చేసుకుని లబ్ధిపొందాయి. అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పిన టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. జీవో 117ను రద్దు చేసి ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన 3,4,5 తరగతులను వెనక్కి తీసుకొస్తామని చెప్పింది. అంతవరకు బాగానే ఉంది. టిడిపి ప్రభుత్వం రూపకల్పన చేసిన విధానం కూడా చాలా గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల మూసివేతకు కారణమవుతోంది. తాజాగా టిడిపి కూటమి అమలు చేయబోయే విధానం వల్ల భవిష్యత్తులో ప్రాథమిక విద్యారంగం తీవ్ర ప్రమాదంలో పడుతుంది. ప్రాథమిక పాఠశాలల నుంచి 3,4,5 తరగతులను వేరుచేసి కొత్తగా ఏర్పాటు చేయబోయే మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. పంచాయతీకొక మోడల్ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉన్న 3,4,5 తరగతులను విలీనం చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అంటే గ్రామాల్లో వున్న ప్రాథమిక పాఠశాలలను ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. 1,2 తరగతులతో ఫౌండేషన్ పాఠశాలలు ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్తులో గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు కనుమరుగయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. పంచాయతీ కొక మోడల్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేసి అక్కడ తరగతికొక ఉపాధ్యాయుడ్ని నియమిస్తామని ప్రభుత్వం చెప్పుతోంది. ప్రాథమిక పాఠశాలలను ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చడం వెనుక వాటిని నిర్వీర్యం చేసే కుట్ర దాగి వున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా గ్రామాల్లో



ప్రాథమిక విద్య అందించే బడి కనిపించని పరిస్థితి కనిపిస్తోంది. అంతేకాకుండా మోడల్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లే 3,4,5 తరగతుల విద్యార్థులు కనీసం 3 నుంచి 5 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి ఉంటుంది. ఈ కారణాల రీత్యా పిల్లలను తల్లిదండ్రులు మోడల్ ప్రాథమిక పాఠశాలకు పంపించే అవకాశంలేదు. ప్రయాణ భత్యం ఇస్తామని చెపుతున్నా అది ఆచరణలో ఎంతవరకు అమలవుతుందనేది ప్రశ్నార్ధకంగా వుంది. ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేయడంలో వైసిపి, టిడిపి విధానం దొందూ దొందే అన్న చందంగా తయారైంది.

**ఎమ్మెల్యేలకు బాధ్యత అప్పగించినా ప్రభుత్వం**

..మరో వైపు మోడల్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు వలన పంచాయితీ లో ఉన్న ప్రజలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ప్రజలను ఒప్పించి బాధ్యతను ఎమ్మెల్యేలకు అప్పగించారు. ఎమ్మెల్యేలు ద్వారా లేఖలు తీసుకొని మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా మార్చే ప్రయత్నం ప్రభుత్వం చేపట్టింది. దీంతో పూర్తి స్థాయిలో జిల్లాలో ఎన్ని మోడల్ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి అనేది ఇంకా తేలాల్సి ఉంది. ఇదే పనిలో విద్యా శాఖ నిమగమై ఉన్నారు. మరో వైపు ఎమ్మెల్యేలు కూడా ప్రజలను ఒప్పించేందుకు ముందుకు వెళ్లడం లేదు. ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యేలు కూడా మోడల్ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలని విద్యా శాఖ కు సిఫార్సు చేయడం లేదు. అయిన ప్రభుత్వం ఎమ్మెల్యేలు మీద ఒత్తిడి తెచ్చి బలవంతంగా అమలు చేయడం కోసం చూస్తుంది. కొద్ది రోజులలో పూర్తి స్థాయిలో మోడల్ ప్రాథమిక పాఠశాలలు సంఖ్య,విలీనం అయిన పాఠశాలలు సంఖ్య తేలనుంది.

**అప్రమత్తం కాకుంటే తీవ్ర నష్టం.**

ఏమైనప్పటికీ ప్రభుత్వాలు ప్రాథమిక విద్యను బలోపేతం చేయకుండా పాఠశాల విద్య విద్య అభివఅద్ధి చేయలేరు. ఏ ప్రభుత్వం వచ్చినా పాఠశాలల సంఖ్య ఎలా తగ్గించాలి? ఉపాధ్యాయుల సంఖ్య ఎలా తగ్గించాలి ? అనే ఆలోచిస్తున్నారు తప్ప పాఠశాలలో అభివఅద్ధికి తీసుకునే చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. హై స్కూల్స్ నుంచి వేరు చేస్తున్న మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులు నేరుగా వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చేరుతారా? లేదా అందుబాటులో ఉన్న ప్రైవేట్ స్కూల్స్ లో చేరుతారా అనేది కూడా పాఠశాల భవిష్యత్తు కీలకంగా మారనుంది . పుండు మీద కారం జల్లినట్లుగా మే నెలలో తల్లికి వందనం 15 వేల రూపాయలు తల్లులు ఖాతాలో వేయనున్నట్లు చెబుతుండడంతో , ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుపై ఎలాంటి ప్రభావము చూపు నందు తెలియాల్సి ఉంది. ఏమైనాప్పటికీ ప్రభుత్వ పాఠశాలల మొనగాడకు గడ్డికాల ఎదురైనట్లే విశ్లేషకులు చెప్తున్నారు ఉపాధ్యాయులు సామాజిక సేవా కార్యక్రమాలు ప్రభుత్వ విచారంగా అభివఅద్ధికి నడుము బిగించాల్సిన సమయము ఆశన్నము అయిందనే చెప్పవచ్చు. ప్రాథమిక పాఠశాలలు కొనసాగించాలి : డి.రాము, యు టి ఎఫ్, విద్యా విషయక అధ్యయన కమిటీ సభ్యులు.

# మహానంది రోడ్డుకు అడుగడుగునా అడ్డంకులే




మహానంది (నంద్యాల) :పలనాడు జ్యోతి: బోయలకుంట్ల మెట్ట నుండి మహానంది క్షేత్రం వరకు ఎనిమిది కిలోమీటర్ల మేర రహదారిని గత టిడిపి ప్రభుత్వం హయాంలో ఐదు కిలోమీటర్లు పూర్తి చేయగా మిగిలిన మూడు కిలోమీటర్లు వ్యవసాయ కళాశాల నుండి మహానంది క్షేత్రం వరకు రోడ్డు పనులు నిధులు లేక నిలిచిపోయాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజవర్గ ఎమ్మెల్యే చొరవతో పాత టెండర్లను పునరుద్ధరించి సుమారు ఏడు కోట్ల 46 లక్షలకు శ్రీశైలం శాసనసభ సభ్యులు బుడ్డ రాజశేఖర్ రెడ్డి జనవరి నెలలో భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కానీ అటవీ శాఖ అధికారులు అనుమతులు లేవని పనులను కొద్దిరోజులు నిలుపుదల చేయడం జరిగింది. మళ్లీ ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో విషయం తెలియపరచి అసెంబ్లీ లో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించి రోడ్డు మార్గం కు అడ్డంకులు తొలగించారు. అయితే రోడ్డుకు ఇంకొక వైపు ఉన్న విద్యుత్ స్తంభాలను రోడ్డు నిర్మాణ పనులకు అడ్డంగా ఉన్నాయని రోడ్డు కాంట్రాక్టర్ తొలగించాలని కోరగా విద్యుత్ శాఖ అధికారులు సుమారు 40 లక్షల మేర ఎస్టిమేషన్ ఉన్నతాధికారులకు నివేదికలు పంపడం జరిగిందని సమాచారం. కానీ మండల విద్యుత్ శాఖ అధికారులకు ఇంతవరకు కూడా ఉన్నతాధికారుల నుండి ఎటువంటి రిప్లై ఉత్తర్వులు రాలేదు అని తెలుస్తుంది. గత రెండు సంవత్సరాల క్రితం విద్యుత్ శాఖ వారు కొత్త లైన్లు (33 కెవి) స్తంభాలు రోడ్డు పనులు మంజూరైన తర్వాత రోడ్డు కొలతలు అనుసరించకుండా అడ్డంగా వేయడంలో ప్రజాధనం దుర్వినియోగంచేయడమే అని మండల ప్రజలు విమర్శిస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం తిరిగి రోడ్డు పనులు మొదలు కావడంతో రోడ్డు నిర్మాణ పనులకు గాను టెండర్ నిబంధనలకు లోబడి విద్యుత్ స్తంభాల తొలగింపు జరగాలి. ఇదిలా ఉండగా

రోడ్డు నిర్మాణం పనులకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించకుండా రోడ్డు పనులను అలాగే కొనసాగిస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా రోడ్డు నిర్మాణ పనులకు ఉన్న అడ్డంకులను తొలగించే విధంగా ఉన్నతాధికారులు, పాలకులు చొరవ తీసుకొని సజావుగా రోడ్డు నిర్మాణ పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు.

# కోర్టు సమస్యల వినతులు వద్దు : ఎమ్మెల్యే బుడ్డా

వెలుగోడు (నంద్యాల) : కోర్టు కేసులకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే అటువంటి వినతులు తీసుకొని రావద్దని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. బుధవారం వెలుగోడు పట్టణంలోని తెలుగంగ అతిథి గఅహం ఆవరణలో ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ప్రతి బుధవారం కార్యక్రమం నిర్వహిస్తామని, రెండు రోజులకు ముందు దండోరా వేయిస్తామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాలా చేశారని అన్నారు. రాష్ట్రంలో వసతులు అర కోరగా ఉన్నాయని తెలిపారు. తమ కూటమి ప్రభుత్వం పింఛన్లు పెంచడమే కాకా ప్రతినెల సజావుగా అందజేస్తుందని అంతేకాక కొత్త పింఛన్లు త్వరలోనే మంజూరు చేస్తుందని అన్నారు. మే నెలలో తల్లికి వందనం అమలు చేస్తామని అన్నారు. భూ సమస్యలే అధికంగా ఉన్నాయని అన్నారు. వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నారపు శేశి రెడ్డి, మండ్లశంకర్ రెడ్డి, మోత్కూరు సుధాకర్ రెడ్డి, రామానాయుడు, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, పాల్గొన్నారు.

# ఎద అందాలతో రామ్ చరణ్ హీరోయిన్ రచ్చ




బాలీవుడ్ నటి ఈషా గుప్తా గ్లామర్ సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో హాట్ అండ్ బోల్డ్ అందాలను వడ్డిస్తూ క్రేజ్ సంపాదించుకుంది. నటిగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూ కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ తేజ్ నటించిన వినయ విధేయ రామ చిత్రంలో స్పెషల్ అపియరెన్స్ తో ఈ భామ తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఈ స్పెషల్ సాంగ్ లో ఈషా అందాల బోరతకు కుర్రకారు ఫిదా అయ్యారు. నిజం చెప్పాలంటే ఈ హార్ట్ పాప గ్లామర్ షో చూస్తే తట్టుకోవడం కష్టమే. అందాలను విందు చేయడంలో ఈషా స్టైలే వేరు. న్యూడ్ గా కనపడటం ఈషాకు కొత్తేమీ కాదు. టూ పీస్..బికినీ.. అర్ధనగ్న- నగ్న పోజులు అంటూ ఎప్పటికప్పుడూ హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే తాజాగా ఈ భామ తన కొత్త గ్లామర్ పిక్స్ ను అభిమానులతో పంచుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫొటోస్ ను షేర్ చేసింది. ఇందులో ఈషా బ్లాక్ డ్రెస్ లో కనువిందు చేసింది. క్లీవేజ్ షో ట్రీట్ ఇచ్చింది. ఉప్పొంగే ఎద అందాలను చూపిస్తూ యూత్ కు ఈ చలికాలంలో వేడి పుట్టించింది. వారి హృదయాలను పిండేసింది. ఇక ఈ ఫొటోస్ కు స్టార్ డస్ట్ నైట్స్ అంటూ క్యాప్షన్ జోడించింది. ఇంకా ఆ నడుము సొగసు చూపిస్తున్న విధానం మైండ్ బ్లోయింగ్. అలా తన క్లీవేజ్ అందాలతో కుర్రకారుని మరోసారి కట్టిపడేసింది. ఇక ఇది చూసిన నెటిజన్స్ ఆగుతారా... ఆమె కామెంట్ బాక్స్ లో ఫైర్ గుర్తులతో నింపేశారు. కొంత మంది హార్ట్ ల వర్షం కురిపించారు. ఇక మరికొంత మంది సూపర్ గా సెక్సీగా ఉన్నారు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ కెరియర్ విషయానికొస్తే.. మోడల్ గా స్టార్ట్ చేసి ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్ గా కెరీర్లో రాణించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే ప్రస్తుతం సరైన సినిమాలు లేక ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోందిగానీ.. గతంలో వరుస హిందీ చిత్రాల్లో నటించి కుర్రకారును తనవైపు తిప్పుకుంది. సినిమాలే కాకుండా ఈషా టీవీషోల్లోనూ పాల్గొంటుంది. అలాగే వెబ్ సిరీస్ లలోనూ నటిస్తోంది. 2020 రిజెక్ట్ ఎక్స్తో వెబ్ సీరిస్ లోకి అడుగుపెట్టింది.

# వారం గ్యాప్‌లో ఆమె జాతకం తేలిపోనుంది!


టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్, కన్నడంలో ఎక్కువ సినిమాలు చేసిన ముద్దుగుమ్మగా నిలిచింది. రెజీనా టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. పలువురు టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలతో సినిమాల్లో నటించింది. కానీ స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం ఈ అమ్మడికి దక్కలేదు. దాంతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ సొంతం చేసుకోకుండానే టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోయిన్‌గా నిలిచింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కకున్నా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్? ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. రెజీనా రెండు మూడు హిందీ సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. సౌత్ సినిమాల్లో




ఇప్పటికే ఒక స్థాయిలో గుర్తింపు ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరోసారి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తుంది. రెజీనా త్వరలో రెండు హిందీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ నటుడు సన్నీ డియోల్ నటించిన 'జాట్' సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో రెజీనా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఏప్రిల్ 24న జాట్ సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో రెజీనా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పాసయినట్లేనా.. జాట్ సినిమాతో పాటు రెజీనా హిందీలో మరో పెద్ద హీరోతో కలిసి నటించింది. సూపర్ హిట్ అయిన కేసరి సినిమా ఫ్రాంచైజీలో రాబోతున్న అక్షయ్ కుమార్ 'కేసరి చాప్టర్ 2' సినిమాలో రెజీనా నటించిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ రెజీనా పాత్రను సస్పెన్స్‌గా ఉంచుతున్నారని తెలుస్తోంది. స్వతంత్ర్య ఉద్యమ సమయంలో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత బాధితుల కోసం పోరాడిన న్యాయవాది, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సి శంకరన్ నాయర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సి శంకరన్ నాయర్ భార్య పాత్రలో రెజీనా కనిపించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కేసరి 2 సినిమాను ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి.

# 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?

సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ. 39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ. 160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది.






# తమిళ్ పీరియాడిక్ డ్రామాలో మృణాల్ కు క్రేజీ ఆఫర్!



దుల్కర్ సల్మాన్ తో హను రాఘవపూడి తెరకెక్కించిన ఎపిక్ లవ్ స్టోరీ 'సీతారామం'. 'యుద్ధం తో రాసిన ప్రేమకథ' అనే క్యాప్షన్ తో విడుదలైన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. ఈ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ సీత పాత్రలో ఒదిగిపోయి నటించిన తీరు ప్రతీ ఒక్కరి హృదయాన్ని స్పృశించింది. దీంతో టాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో మృణాల్ సీతగా మారిపోయింది. ఈ మూవీ తరువాత భారీ క్రేజ్ ని దక్కించుకున్న మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తోంది. సెలెక్టీవ్ గా సినిమాలు చేస్తూ తన ప్రత్యేకతని చాటుకుంటున్న ఈ మరాఠీ సోయగం తాజాగా తమిళంలో తెరకెక్కుతున్న క్రేజీ పాన్ ఇండియా మూవీలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. టీవీ సీరియల్స్ తో నటిగా కెరీర్ ప్రారంభించిన మృణాల్ హీరోయిన్ గా భిన్నమైన పాత్రల్లో మాత్రమే నటించాలని కోరుకుంటోందట. అందులో భాగంగానే విభిన్నమైన పాత్రలకు కథలకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే తమిళ హీరో సూర్యతో 'సిరుత్తై' శివ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో పీరియాడిక్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న మూవీకి మృణాల్ ఠాకూర్ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. స్టూడియో గ్రీన్ యువీ క్రియేషన్స్ బ్యానర్ పై కె.ఇ. జ్ఞానవేల్ రాజా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీలో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీ దిషా పటాని నటిస్తోంది. అయితే మరో కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసుకున్నారట. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లకు సంబంధించిన కీలక ఘట్టాల్లో మృణాల్ కీలకంగా కనిపించనుందని తెలుస్తోంది. రీసెంట్ గా దర్శకుడు శివ చెప్పిన స్టోరీ నచ్చడంతో మృణాల్ ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్ లో మృణాల్ సెట్ లోకి ఎంటర్ కానున్నట్టుగా తెలిసింది. దేవి శ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి వెట్రి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. హీరో సూర్య ఈ మూవీలో విభిన్నమైన గెటప్ లలో కనిపించి అబ్బుర పరచనున్నాడని తెలిసింది.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)